# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

మంగళవారం, 26 నవంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నిమ్స్‌లో వాంకిడి విద్యార్థిని శైలజ మృతి

- అక్టోబర్ 30 విషాహారం తిని అస్వస్థత
- నవంబర్ 5న నిమ్స్‌కు తరలింపు
- అప్పటినుంచి వెంటిలేటర్‌పై చికిత్స
- పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలింపు



**హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 25:** గత కొన్ని రోజులుగా నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్న కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ(16) మృతిచెందింది. అక్టోబరు 30న పాఠశాలలో భోజనం చేసిన తర్వాత దాదాపు 60 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన

2 లో



# మీ 100 కోట్లు మాకు వద్దు

### స్కిల్ యూనివర్సిటీకి సీఎస్ఆర్ కింద ప్రకటించిన డబ్బులు.. ప్రభుత్వ ఖాతాలో జమచేయవద్దని అదానీకి రాష్ట్రప్రభుత్వం లేఖ

- అనవసర వివాదాల్లోకి ప్రభుత్వాన్ని లాగొద్దు
- పెట్టుబడులు పెట్టేవారికి అప్పనంగా ఆస్తులు కట్టబెట్టం
- చట్ట ప్రకారం.. నిబంధనల మేరకే టెండర్లు ఆహ్వానిస్తాం
- అదానీ ముందు వంగి వంగి దండాలు పెట్టింది కేసీఆరే
- బీఆర్ఎస్ హయాంలోనే అదానీ సంస్థతో ఒప్పందాలు
- రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కేంద్రాన్ని అడుగుతాం
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

కేసీఆర్ కుటుంబంలో సీఎం పదవీ కోసం పోటీ ఉంది. కేటీఆర్ జైలుకు వెళ్లాలని తహ తహలాడుతున్నారు. అందుకే అరెస్టు కావడానికి సిద్ధంగా ఉన్నట్లు చెబుతున్నారు. కేటీఆర్ జైలుకు వెళ్లినా సీఎం అయ్యే అవకాశం లేదు. ఎందుకంటే కేసీఆర్ కుటుంబం నుంచి ఎమ్మెల్సీ కవిత ముందే జైలుకు వెళ్లివచ్చారు. ఒక వేళ కేసీఆర్ కుటుంబానికి సీఎం అయ్యే అవకాశం వస్తే కవితనే ముందుంటారు.

\- రేవంత్‌రెడ్డి

2 లో

#### అదానీతో అంటకాగారు..

అదానీతో గతంలోని బీఆర్ఎస్ సర్కారే అంటకాగింది. కేసీఆర్‌లా మేం అదానీ నుంచి అప్పనంగా తీసుకోలేదు.. అదానీ ఫ్లైట్‌లో ఆడంబరంగా తిరిగింది వాళ్లే. అదానీతో కలిసి కేసీఆర్, కేటీఆర్‌లు దిగిన ఫొటోలు ఇవిగో. అదానీతో ఒప్పందాలు చేసుకున్నవారే.. మా ప్రభుత్వంపై విమర్శలు చేయడమా?

#### అదానీతో అంటకాగారు..

రాష్ట్రానికి పెట్టుబడుల విషయంలో ఎవరికి కూడా ఆయాచిత లబ్ధి చేకూర్చమని సీఎం స్పష్టంచేశారు. అదానీతో గతంలోని బీఆర్ఎస్ సర్కారే అంటకాగిందన్నారు. కేసీఆర్‌లా తాము అదానీ నుం చి అప్పనంగా తీసుకోలేదని, అదానీ ఫ్లైట్‌లో ఆడంబరంగా తిరిగింది వాళ్లేనన్నారు. అదానీతో కలిసి కేసీఆర్, కేటీఆర్‌లు దిగిన ఫొటోలను సీఎం మీడియాకు చూపారు. అదానీతో ఒప్పందాలు చేసుకున్నవారే.



## తట్టుకోలేరు జాగ్రత్త!

### ప్రధాని మోదీనే యూటర్న్.. మీరెంత?

### మానుకోటలో గిరిజన రైతుల ధర్నా

### బీఆర్ఎస్ నేత కేటీఆర్ హెచ్చరిక

**మహబూబాబాద్, నవంబర్ 25:** రైతుల జోలికి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీనే తట్టుకోలేదని.. సీఎం రేవంత్‌రెడ్డి ఎంత అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. గిరిజ నుల భూముల విషయంలో వికారాబాద్ జిల్లా లగచర్లలో జరిగిన ఘటనల నేపథ్యంలో సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హైదరాబాద్ నుంచి వందల వాహ నాల్లో కేటీఆర్ కాన్వాయ్ మానుకోటకు చేరుకున్నది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడు తూ.. సరిగ్గా 14 సంవత్సరాల క్రితం తెలంగాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు ఒక వ్యక్తి మానుకోట గడ్డపై అడుగు పెట్టేందుకు ప్రయత్నించినప్పుడు ఇక్కడి ప్రజలు రాళ్లతో సమాధానం ఇచ్చారని, ఇప్పుడు రైతుల భూములపై పడుతున్న ప్రభుత్వంపైనా అదే జరుగుతుందని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సింది పోయి.. ప్రతిపక్షాన్ని ఎలా నీరుగార్చాలో, బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు ఎలా పెట్టాలోనని ఆలోచిస్తున్నారని మండిపడ్డారు. కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో తన అల్లుడి ఫార్మా కంపెనీ కోసం భూములు గుంజుకొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రయత్నించడంతోనే గిరిజన రైతులు ఎదురు తిరిగారని చెప్పారు. గత తొమ్మిది నెలల కాలంలో గ్రామస్థులు ఎన్ని ఆందోళనలు చేసినా సీఎం ఒక్కసారి కూడా వెళ్లి మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. గతంలో రైతుల జోలికి వచ్చి ప్రధానమంత్రి నల్ల చట్టాలను తీసుకొచ్చారని.. రైతుల నిరసనను - మిగతా 2వ పేజీలో

## రాష్ట్రానికి అంబర్-రెసోజెట్ కంపెనీ



- రూ.250 కోట్లతో ఉత్పాదన ప్లాంట్ల ఏర్పాటు
- వెయ్యి మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, నవంబర్ 25:** పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వస్తువులు, విడిభాగాలు అందించే 'అంబర్-రెసోజెట్' భాగస్వామ్య

## కొన్ని వర్గాలకే భూ కేటాయింపా?

- అది రాజ్యాంగ వ్యతిరేకమే.. స్పష్టం చేసిన దేశ అత్యున్నత న్యాయస్థానం
- న్యాయమూర్తులు, అధికారులు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను
- కేటాయిస్తూ సర్కారు ఇచ్చిన జీవోల రద్దు వారు కట్టిన సొమ్ము వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని ఆదేశం

**న్యూఢిల్లీ, నవంబరు 25:** తెలంగాణలో ప్రజా ప్రతినిధులు, అఖిల భారత సర్వీసు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, రాజ్యాంగ కోర్టుల న్యాయమూర్తులు, జర్నలిస్టులను ప్రత్యేక వర్గంగా భావిస్తూ ఇళ్ల స్థలాల కోసం భూమి కేటాయించడాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టింది. ఈ వర్గీకరణకు వీలు కల్పించిన 2005 నాటి జీవో(243, 244)లనే కాక, భూమి కేటాయించేందుకు 2008లో జారీ చేసిన జీవోలు - మిగతా 2వ పేజీలో



## రిజిస్టర్లు మాయం!

- 'కాళేశ్వరం'పై జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణ
- పనిచేసిన 18 మంది ఇంజినీర్లకు ప్రశ్నలు
- పొంతన లేని సమాధానాలు వద్దని ఆగ్రహం
- 7వ బ్లాక్ ఎందుకు కూలిందని సూటి ప్రశ్న
- 2020లోనే లేఖ రాశామన్న ఇంజినీర్లు
- నేడు మరో 15 మంది ఇంజినీర్ల విచారణ

**హైదరాబాద్, నవంబర్ 25:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ముఖ్యమై న క్వాలిటీ కంట్రోల్ రిజిస్టర్లు మాయమైనట్టు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గుర్తించింది. కాళేశ్వ రం ప్రాజెక్టు అవినీతి, అక్రమాలు, అవకతవ కలపై విచారణ చేస్తున్న జస్టిస్ పినాకీ చంద్ర ఘోష్ కమిషన్ మరో దఫా విచారణను సోమవారం చేపట్టింది. ఇందులో భాగంగా మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మా ణాన్ని క్షేత్ర స్థాయిలో ఉంటూ పరిశీలించిన ఇంజినీర్లను విచారించింది. ఇందులో మొత్తం 18 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు (ఏఈఈ), డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల (డీఈఈ)లను ప్రశ్నించింది. మొత్తం 52 మంది ఇంజినీర్లకు ఇప్పటికే - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనుగ్రహం - మనసేత్రం
హైదరాబాద్
మంగళవారం, 26 నవంబర్, 2024

## రాష్ట్రానికి అంబర్-రెసోజెట్ కంపెనీ

(మొదటి పేజీ తరువాయి)
సంస్థ రాష్ట్రంలో రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. సోమవారం మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో సంస్థ ప్రతినిధులు తమ పెట్టుబడుల ప్రణాళికను వెల్లడించారు. అంబర్ సంస్థకు ప్రభుత్వ పరంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని స్పష్టంచేశారు. ఈ సంస్థ దేశంలోని పలు కంపెనీల కోసం రూమ్ ఏసీలు, అత్యాధునిక వాషింగ్ మెషిన్లు, డిష్ వాషర్లు, పారిశ్రామిక ఎయిర్ కండీషనర్ల వంటి పలు పరికరాలను ఉత్పత్తి చేసి అందజేస్తోందని తెలిపారు. వచ్చే మూడేళ్లలో రూ.250 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు నెలకొల్పుతుందని చెప్పారు. ఈ సంస్థ ఏర్పాటుతో ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉద్యోగాలు లభిస్తాయని వెల్లడించారు. త్వరలోనే అత్యాధునిక ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డుల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. వందేభారత్ రైళ్లు, మెట్రో రైళ్ల ఎయిర్ కండీషనింగ్ వ్యవస్థలతోపాటు బస్సులు, డిఫెన్స్ వాహనాల, పారిశ్రామిక అవసరాలకు ఎయిర్ కండీషనర్ల తయారీలో అంబర్ ఎంటర్‌ప్రైజెస్‌కు మంచి పేరుందని చెప్పారు. దేశవ్యాప్తంగా ఉత్పత్తి యూనిట్లు ఉన్న ఈ సంస్థ తాజాగా హైదరాబాద్‌ను గమ్యస్థానంగా ఎంచుకున్నందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, టీజీఐఐసీ ఎండీ డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, సీఈవో మధుసూదన్, ఎస్‌కేశర్మ, అంబర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి అంబర్-రెసోజెట్ కంపెనీ

(మొదటి పేజీ తరువాయి)
419, 420, 422 నుంచి 425లను కూడా రద్దు చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం సోమవారం అంతిమ తీర్పు వెలువరించింది. రాజ్యాంగంలోని 14వ అధికరణ కింద సమానత్వ హక్కును ఈ కేటాయింపులు ఉల్లంఘించాయని కోర్టు అభిప్రాయపడింది. ఈ తీర్పు నేపథ్యంలో భూమి కేటాయింపులకోసం ఏర్పడిన సహకార సంఘాలు, వాటి సభ్యులకు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము సహా డిపాజిట్ చేసిన మొత్తం డబ్బునూ తిరిగి చెల్లించాలని కోర్టు ఆదేశించింది. ఈ మొత్తంపై ఏ మేరకు వడ్డీ చెల్లించాలో తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించాలని, అయితే ఆ మొత్తం ఎప్పటికప్పుడు రిజర్వు బ్యాంకు నిర్ణయించే వడ్డీ రేట్లకు మించరాదని తేల్చింది. సహకార సంఘాలు, వాటి సభ్యులతో తెలంగాణ ప్రభుత్వం కుదుర్చుకున్న లీజు ఒప్పందాలు కూడా రద్దయినట్లేనని ప్రకటించింది. సహకార సంఘాలు, సభ్యులు చెల్లించిన డెవలప్‌మెంట్ చార్జీలు, ఖర్చులను కూడా ఆదాయ పన్ను రిటర్నుల్లో సర్దుపై చేసిన తర్వాత తిరిగి చెల్లించాలని తమ తీర్పులో పేర్కొన్న అంశాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం తాము వెనక్కు తీసుకున్న భూమిని ఏమి చేయాలో నిర్ణయించుకోవాలని సుప్రీంకోర్టు నిర్దేశించింది. భూకేటాయింపులకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం, సహకార సంఘాలు, వాటి సభ్యులు దాఖలు చేసుకున్న అన్ని పిటిషన్లనూ సుప్రీంకోర్టు త్రోసిపుచ్చింది. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో వివిధ వర్గాలకు చెందిన వారికి భూకేటాయింపులపై కొన్ని విధివిధానాలను నిర్ణయిస్తూ 2010లో ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ వివిధ వర్గాలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీం కోర్టు ఈ అంతిమ తీర్పు వెలువరించింది.

## బీసీ కమిషన్‌కు 1,224 వినతులు

### ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపైనే అధిక అభ్యర్థనలు

సమగ్ర సర్వేపై అనుమానాలు వద్దు.. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్



**హైదరాబాద్, నవంబర్ 25:** రాష్ట్రవ్యాప్తంగా పది ఉమ్మడి జిల్లాల్లో చేపట్టిన బహిరంగ విచారణలో 1,224 వినతులు స్వీకరించినట్టు బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు. సోమ వారం హైదరాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో బీసీ స్థితిగతులపై రాష్ట్రస్థాయి బహిరంగ విచారణ నిర్వహించారు. దాదాపు 600 మంది ప్రజలు, పలు కులసంఘాల ప్రతినిధులు పాల్గొనగా 58 వినతులు వచ్చినట్టు కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు. ఇందులో ప్రధానంగా బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కోరినట్టు పేర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీసీ జాబితా నుంచి తొలగించిన 26 కులాలను తిరిగి చేర్చాలని, గ్రూపులు మార్చాలని, వివిధ కులాల ఫెడరేషన్ల ఏర్పాటు వంటి పలు అంశాలు కమిషన్ దృష్టికి వచ్చినట్టు వెల్లడించారు. కులగణనపై అనుమానాలు అవసరం లేదని.. ఏ కులానికి చెందిన జనాభా ఎంత ఉందో తెలుసుకునేందుకు చేపట్టిన సర్వేలో అందరూ పాల్గొని వివరాలివ్వాలని పిలుపునిచ్చారు. బీసీ కమిషన్ వద్ద తగిన సిబ్బంది లేక ప్రణాళికాశాఖకు సర్వే బాధ్యతలు అప్పగించినట్టు ఆయన స్పష్టం చేశారు. సర్వే వివరాలను ప్రభుత్వం ఆధ్వర్యంలో హైకోర్టుకు అందజేస్తామని తెలిపారు. తార్నాకలో సర్వే పత్రాలు రోడ్డు మీద పడిన ఘటనలో సూపర్‌వైజర్‌ను సస్పెండ్ చేసినట్టు వెల్లడించారు. అన్ని జిల్లాల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై అధిక సంఖ్యలో వినతులు సమర్పించారని తెలిపారు. వినతులు సమర్పించాలనుకునే వారి కోసం మంగళవారం కమిషన్ కార్యాలయంలో బహిరంగ విచారణ నిర్వహిస్తామని చెప్పారు. సమావేశంలో బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ జీ సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల పనులు వేగంగా చేయండి

రేపు సింగూరు ప్రాజెక్టుపై సమీక్షా సమావేశం

సీతారామ టెండర్ల ప్రక్రియ వేగవంతం చేయాలి

ప్రాజెక్టులు గడువులోగా పూర్తిచేసేందుకు యత్నించాలి

అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

డిసెంబర్ మొదటివారంలో నల్లగొండలో రేవంత్ పర్యటన!

**హైదరాబాద్, నవంబర్ 25:** రాష్ట్రంలో ప్రాధాన్యం ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. ఆలస్యాలను నివారించి, కీలకమైన ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. పలు సాగునీటి ప్రాజెక్టులను పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మోడికుంట వాగు ప్రాజెక్టు వ్యయం అంచనాలు, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ స్థితిగతులకు సంబంధించిన వివరాలు కోరారు. భూసేకరణ సమస్యలను పరిష్కరించేందుకు రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డితో కలిసి పనిచేయాలని అధికారులకు సూచించారు. నవంబర్ 27వ తేదీన సింగూరు ప్రాజెక్టుపై సమీక్షా సమావేశం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కూడా హాజరుకానున్నారని తెలిపారు.

# మీ 100 కోట్లు మాకు వద్దు

**హైదరాబాద్, నవంబర్ 25:** అదానీ గ్రూప్‌పై కమీషన్ల ఆరోపణలు, విమర్శల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్ యునివర్సిటీకి అదానీ గ్రూప్ ఇటీవల సీఎస్ఆర్ కింద ప్రకటించిన రూ. 100 కోట్ల విరాళాన్ని స్వీకరించొద్దని నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వ ఖాతాలో ఆ నిధులను జమ చేయవద్దని ఆదానీ గ్రూప్‌కు సంబంధిత శాఖ అధికారి జయేశ్‌రంజన్ లేఖ రాసినట్లు సీఎం తెలిపారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, జంగా రాఘవరెడ్డి, రోహిన్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అదానీ నుంచి నిధులు స్వీకరించారని రాష్ట్ర ప్రభుత్వంపై కొందరు ఆరోపణలు చేస్తున్నారని, తనతో పాటు మంత్రివర్గ సహచరులపై ఎలాంటి ఆరోపరణలు రావద్దనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. 'చట్టబద్ధంగా ఏదైనా అంశంలో పెట్టుబడులు పెట్టేందుకు అందరికీ అవకాశాలు ఇవ్వాలనేది నిబంధన ఉంది. ఆ నిబంధనల మేరకు టెండర్లను దక్కించుకున్న ఏ సంస్థలకైనా పెట్టుబడులు పెట్టేందుకు అవకాశం ఉంటుందని మా పార్టీ నాయకుడు రాహుల్‌గాంధీ స్పష్టంగా వివరించారు. అందులో భాగంగానే అదానీ కూడా రూ. 100 కోట్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఇప్పటివరకు అదానీతో సహా ఏ సంస్థ నుంచి ప్రభుత్వం ఫండ్ తీసుకోలేదు. అదానీ గ్రూప్ విషయంలో జరుగుతున్న వివాదాల నేపథ్యంలో ఆ గ్రూప్ ఇస్తామన్న రూ.100 కోట్లు స్వీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా లేదు. రూ. 100 కోట్లను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయవద్దని అదానీకి రాసిన లేఖలో పేర్కొన్నాం. పక్క రాష్ట్రాల్లో, పక్క దేశాల్లో అదానీ విషయంలో జరుగుతున్న వివాదానికి, తెలంగాణ రాష్ట్రానికి ఏమి సంబంధం లేదు. ఒక సదుద్దేశంతో ప్రారంభించిన స్కిల్స్ యూనివర్సిటీ వివాదస్పదం కావడం మాకు ఇష్టం లేదు. అందుకే అదానీ ప్రకటించిన రూ. 100 కోట్ల విరాళం తీసుకోవడం లేదు. దీన్ని రాజకీయం కోణంలో చూసి చిల్లర, మల్లర మాటలతో వివాదస్పదం చేయవద్దు.' అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అధికారం పోయింది.. ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ పోయింది.. ఇప్పుడు మెదడు కూడా పోయింది. ఎప్పుడు ఏమి మాట్లాడుతున్నాడో కేటీఆర్‌కే



ఆర్థం కావడం లేదు. కేటీఆర్‌తో ఉన్నవాళ్లే నాకు ఫోన్ చేసి చెబుతున్నారు.' అని సీఎం ఎద్దేవా చేశారు. అమెరికా లో చదువుకొని, పదేళ్లు మంత్రిగా ఉండి కూడా ఏమి మాట్లాడుతున్నారో ఆయనకు అర్థం కావడంలేదని, ఆయన కేటీఆర్ కాదు.. సైకో రామ్' అంటూ సీఎం మండిపడ్డారు.

### నా ఢిల్లీ పర్యటనలో రాజకీయ ప్రాధాన్యత లేదు..

తాను ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవులపై చర్చించేందుకు వెళ్లారని మీడియాలో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని సీఎం స్పష్టం చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహానికి హాజరయ్యేందుకు, ఢిల్లీకి వెళు తున్నట్లు చెప్పారు. మంగళవారం రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు తెచ్చుకోవడానికి అందుబాటులో ఉండే కేంద్ర మంత్రులను కలుస్తామని తెలిపారు. ఇదే అంశంపై కాంగ్రెస్ పార్టీకి చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో ఒక సమావేశం కూడా ఏర్పాటుచేయనున్నట్లు రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, వివిధ ప్రాజెక్టులకు అనుమతులు తీసుకొచ్చేందుకు కావాల్సిన కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.

### నేను ఎవరి కాళ్లో పట్టుకోవడానికి ఢిల్లీకి వెళ్లడం లేదు..

కొంతమంది నాయకులు నా ఢిల్లీ పర్యటనను అర్రాస్ పాటలా ఒకటోసారి, రెండోసారి, మూడోసారి అంటూ 28సార్లు ఢిల్లీకి వెళ్లినట్లు లెక్కలేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులనుద్దేశించి సీఎం మండిపడ్డారు. 'నేను మీలా మోదీ ముందు మోకరిల్లడానికి ఢిల్లీకి వెళ్లడం లేదు. ఎవరి కాళ్లో పట్టుకోవడానికో, కేసుల నుంచి తప్పించుకోవడానికో.. గవర్నర్ అనుమతి ఇవ్వొద్దని కోరేందుకో నేను ఢిల్లీ వెళ్లడం లేదు. మీ కడుపు మంట, మీ దు:ఖం మాకు తెలుసు. మీ కాకిగోలను మేం పట్టించుకోం. ఇది ఒకరిపై కోపం, పగ చూపాల్సిన సమయం కాదు. కేంద్రం నుంచి నిధులు తెచ్చుకోవడం మా హక్కు. అందుకు ఎన్నిసార్లయినా ఢిల్లీకి వెళతాం ' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై సీఎం మండి పడ్డారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదని ఒక వైపు విమర్శలు చేస్తున్నారని, మరోవైపు రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకట్ట వేస్తున్నారని సీఎం దుయ్యబట్టారు. అసలు పెట్టుబడుల విషయంలో వారి పాలసీ ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదానీ ముందు వంగి, వంగి దండాలు పెట్టింది కేసీఆరేనని, తాను ఆ పని చేయలేదన్నారు.

### రాష్ట్రానికి నిధులు ఇచ్చేది బీజేపీ ట్రెజరీ నుంచి కాదు..

గత ప్రభుత్వ పదేళ్లుగా తెలంగాణకు తీవ్ర నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేంద్ర వద్దకు వెళ్లి నిధులు అడగకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితం కావడంతో రాష్ట్రాభివృద్ధికి తీవ్ర నష్టం జరిగిందన్నారు. రాజకీయ పక్షపాతం చూపకుండా కేంద్రం వద్దకు వెళ్లి కలిసినప్పుడే నిధులు రాబట్టుకోగలమన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు రాష్ట్రాలకు ఇచ్చే హక్కు అని, ఆ నిధులు కేంద్రం ట్రెజరీ నుంచి వస్తాయని, బీజేపీ ట్రెజరీ నుంచి ఇచ్చే నిధులు కావని సీఎం పేర్కొన్నారు. కార్యదీక్షతో తెంగాణ అభివృద్ధి కోసం ముందుకు వెళ్లుతామన్నారు.

### కేటీఆర్‌కు ఆ అవకాశం కూడా లేదు..

కేసీఆర్ కుటుంబంలో సీఎం కోసం పోటీ ఎక్కువగా ఉందని సీఎం చమత్కరించారు. కేటీఆర్ జైలుకు వెళ్లాలని తహతహలాడుతున్నారని అన్నారు. అందుకే అరెస్టు కావడానికి సిద్ధంగా ఉన్నట్లు చెబుతున్నారని రేవంత్‌రెడ్డి చెప్పారు. జైలుకు వెళ్లినవారు సీఎం అవుతున్నారని మీడియాలో వచ్చిన కథనంపై సీఎం స్పందిస్తూ.. కేటీఆర్ జైలుకు వెళ్లినా సీఎం అయ్యే అవకాశం లేదని, ఎందుకంటే కేసీఆర్ కుటుంబం నుంచి ఎమ్మెల్సీ కవిత ముందే జైలుకు వెళ్లి వచ్చారని అన్నారు. ఒక వేళ కేసీఆర్ కుటుంబానికి సీఎం అయ్యే అవకాశం వస్తే కవితనే ముందుంటారని సీఎం ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం హయాంలో చేపట్టిన పనుల్లో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన విచారణ చట్టానికి లోబడే జరుగుతుందన్నారు. తప్పులు చేసిన వారికి చట్ట ప్రకారం శిక్షలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

# తట్టుకోలేరు జాగ్రత్త!






(మొదటి పేజీ తరువాయి)
తట్టుకోలేక తిరిగి వెనక్కి తీసుకు న్నారని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి కూడా రైతుల జోలికి వస్తున్నాడని.. రాష్ట్ర ప్రజలు ఆయనకూ బుద్ధి చెప్తారని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక ఢిల్లీకి 28 సార్లు వెళ్లారని.. కనీసం 28 రూపాయలు కూడా తీసుకురాలేదని ఎద్దేవాచేశారు. ఏదైనా కావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నప్పుడల్లా సీఎం ఢిల్లీ వెళ్లి కాలయాపన చేస్తు న్నారని విమర్శించారు. గతంలో మానుకోట రాళ్ల దాడి నుంచి నిప్పు పుట్టిందని.. ఆ నిప్పు నుంచే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని గుర్తు చేశారు. లగచర్లలో జరిగిందే రేపు రాష్ట్రంలో ఎక్కడైనా జరగొచ్చని చెప్పారు. లగచర్లలో తొమ్మిది నెలలుగా దళిత గిరిజన రైతులు ఆందోళన చేస్తుంటే సీఎం ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కనీసం రైతులతో మాట్లాడేందుకు కూడా ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. తాను మహబూ బాబా ద్‌కు వస్తే రాళ్లతో కొట్టిస్తానని రేవంత్ అం టున్నారని.. ఇక్కడ ఉన్నది కేసీఆర్ సైన్యం అని, మానుకోట రాళ్లు కూడా కేసీఆర్ గురించి చెప్తాయని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి తన సొంత నియోజకవర్గంలోనే తిరుగుబాటును ఎదుర్కొం టున్నారని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డికి మహారాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. మహబూబాబాద్‌లోనే కాదు ఇక నుంచి రైతుల కోసం రాష్ట్రమంతా ఆందోళన చేస్తామని స్పష్టంచేశారు. ముం దుగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను అమలు చేసి చూపించాలని సవాల్ విసిరారు. తమ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టి వారిని భయ భ్రాంతులకు గురి చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు.

### నాలుగేళ్ల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ఉండదు: మాజీ ఎంపీ కవిత

నాలుగు సంవత్సరాల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ అడ్రస్ ఉండదని మాజీ ఎంపీ, బీఆర్ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత అన్నారు. రైతుబంధు, 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను తెలంగాణ రైతులు మర్చిపోరని, మళ్లీ సీఎంగా చేస్తారని స్పష్టంచేశారు. లగచర్లనే కాదు రాష్ట్రంలో ఎక్కడ రైతులు నిరసన వ్యక్తం చేసిన వారికి మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ ముందు వరుసలో ఉంటుందని స్పష్టంచేశారు. కాంగ్రెస్ నాయకులు అధికారం వచ్చిందని మురిసిపోతున్నారని.. దానిని దుర్వినియోగం చేయకుండా ప్రజలకు సేవ చేయాలని హితవు పలికారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి మాటలను అక్కడి ప్రజలు పట్టించుకోలేదని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ స్పీకర్ మధుసూద నాచారి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, జగదీశ్‌రెడ్డి, రెడ్యా నాయక్, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, నాయకులు ఎనుగుల రాకేష్‌రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

## విద్యార్థి మృతికి ప్రభుత్వమే కారణం: హరీశ్‌రావు



విద్యార్థి శైలజ మృతికి రేవంత్ సర్కారే బాధ్యత వహించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శైలజ మృతి బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రాణాలు బలి తీసుకున్న పాపం ఈ దుర్మార్గపు కాంగ్రెస్‌ను వెంటాడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 25 రోజులుగా వెంటిలేటర్‌పై అనుభవించిన నరకానికి ప్రభుత్వమే జవాబుదా రీగా ఉండాలన్నారు. ఆమె తల్లిదండ్రులకు గుండె కోతను సీఎం రేవంత్ మిగిల్చారని విమర్శించారు. చిన్నారి విషాహారంతో కన్నుమూయటం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అల సత్వం విద్యార్థి ప్రాణాల మీదకు వచ్చిందన్నారు. చివరకు బాలిక చావును కూడా దాచి పెట్టాలనే ఉద్దేశంతో, దొంగచాటున మృతదేహాన్ని తరలించడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆమె కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థి శైలజ మరణం ప్రభుత్వ హత్యేనని, ఏడాది పాలనలో గురుకులాల విద్యను కాంగ్రెస్ ప్రభు త్వం దిగజార్చిందని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అస మర్థ పాలన మరో పేద బిడ్డ ప్రాణం తీసిందని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. 20 రోజులుగా చికిత్స పొందుతున్న చిన్నారి శైలజ మరణవార్త తనను కలిచివేసిందన్నా రు.11 నెలల పాలనలో 43 మంది విద్యార్థు ల ప్రాణాలు తీసిందని, ఇవన్నీ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన హత్యలేనని ఆరోపించారు.

## రిజిస్టర్లు మాయం!

(మొదటి పేజీ తరువాయి)
నోటీసులు జారీచే యగా సోమవారం 18 మంది విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగానే క్షేత్రస్థాయిలో ఉంటూ నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఇంజినీర్ల వద్ద ఉన్న రికార్డులు, రిజిస్టర్లపై వారి సంతకాలు తీసుకుని పరిశీలిస్తున్న సమయంలోనే నిర్మాణ సమయంలో సిద్ధంచేసిన క్వాలిటీ కంట్రోల్ రిజిస్టర్లు మాయమైనట్టు కమిషన్ గుర్తించింది.

### పొంతనలేని సమాధానాలు చెప్పొద్దు

కమిషణ్ ముందు విచారణకు హాజరైన సందర్భంగా పలువురు ఇంజినీర్లు చెప్పిన సమాధానాలతో ఆగ్రహానికి గురైన కమిషన్ అడిగిన ప్రశ్నలకు మాత్రమే సమాధానం చెప్పండని, పొంతన లేని సమాధానాలు చెప్పొద్దని మదంలించింది. ముందుగా అనుకుని వచ్చిన సమాధానాలు వద్దంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన పనులపై ప్లేస్‌మెంట్ రికార్డులను ఎప్పటికప్పుడు సిద్ధం చేశారా.. లేక ఒక రోజు అయిన పనిని ఇంకో రోజు నమోదు చేశారా? అని కమిషన్ ప్రశ్నించింది. అతి ముఖ్యమైన మేడిగడ్డ బ్యారేజీలోని కుంగిన ఏడో బ్లాక్‌పై విచారణ సందర్భంగా అక్కడ పనిచేసిన డీఈఈ భీమరాజును కమిషన్ విచారించింది. ఏడో బ్లాక్ ఎందుకు కుంగింది? పియర్స్‌ను ఎలా నిర్మించారు? అసలు ఏడో బ్లాక్‌లో సమస్యను ఎప్పుడు గుర్తించారు? అని ప్రశ్నల వర్షం కురిపించింది. ఈ సందర్భంగా డీఈఈ భీమరాజు సమాధానం చెప్తూ.. ఏడో బ్లాక్‌లో సమస్యను 2020లోనే గుర్తించి, ఉన్నతాధికారులకు సమస్యను వివరించామని చెప్పుకొచ్చారు. అలాగే మరోసారి కూడా ఈ సమస్యపై ఉన్నతాధికారులకు లేఖ రాశామని ఆయన వివరించారు. సీకెంట్ ఫైల్స్ విధానంలో నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా మేడిగడ్డ నిర్మాణ సమయంలో నమోదు చేసిన రికార్డులను కమిషన్ పరిశీలించింది. వాటిని వారే నమోదు చేశారా లేదా అని ఆరా తీశారు. ఆయా రికార్డులు, రిజిస్టర్లపై ఇంజినీర్ల సంతకాలు తీసుకున్నారు. మొత్తం 52 మందిలో సోమవారం 18 మందిని విచారించగా, మరో 15 మంది ఇంజినీర్లను మంగళవారం విచారించనున్నది.

## నిమ్స్‌లో వాంకిడి విద్యార్థిని శైలజ మృతి

(మొదటి పేజీ తరువాయి)
విషయం తెలిసిందే. విరేచనాలు, వాంతులు కావడంతో వారందరినీ సమీపంలోని ఆసుపత్రు లకు తరలించి చికిత్స అందించారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమించడంతో నవంబర్ 5న మెరుగైన వైద్యం కోసం నిమ్స్ దవాఖానకు తరలించారు. ఇద్దరు బాలికలు పూర్తిగా కోలుకోవడంతో డిశ్చార్జి చేశారు. కానీ, శైలజకు అప్పటినుంచి వెంటిలేటర్‌పైనే చికిత్స అందిస్తూ వచ్చారు. చికిత్సకు శరీరం సహకరించడం లేదని, పరిస్థితి విషమించడంతో సోమవారం మధ్యాహ్నం బాలిక మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు ప్రకటించారు.

# మానసిక ఆరోగ్యానికి ధ్యానం, వ్యాయామం అవసరం

## గీతం అధ్యాపకులకు సూచించిన మానసిక ఆరోగ్య శిక్షకుడు రాహుల్ మండల్



వాయిస్ టుడే న్యూస్ పటాన్‌చెరు: మానసిక ఆరోగ్య పరిరక్షణ కోసం ధ్యానం, శారీరక వ్యాయామం, సామాజిక కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనడంతో పాటు జీవన సమతుల్యతను కొనసాగించాలని.. తద్వారా సానుకూల దృక్పథంతో ముందుకు సాగిపోవచ్చని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ మానసిక ఆరోగ్య శిక్షకుడు రాహుల్ మండల్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని మెంటార్లకు 'అవగాహన ద్వారా సాధికారత – మానసిక ఆరోగ్య ప్రథమ చికిత్స శిక్షణ' అనే అంశంపై సోమవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహనను కల్పిస్తూనే, దాని బహుముఖ స్వభావాన్ని రాహుల్ ఆవిష్కరించారు. ఇది మన మనస్సు యొక్క కలయికగా ఆయన అభివర్ణిస్తూ, ఇందులో ఆలోచనలు, భావాలు, సామాజిక స్వభావాలు ఉంటాయన్నారు. ఇంటెలిజెన్స్ కోషెంట్ (ఐక్యూ), ఎమోషనల్ కోషెంట్ (ఈక్యూ), సోషల్ కోషెంట్ (ఎస్ క్యూ)ల గురించి వివరిస్తూ, వర్తమాన సమాజంలో ఈక్యూ, ఎస్ క్యూలకు పెరుగుతున్న ప్రాముఖ్యతను ఎత్తిచూపారు. ఈ ఫ్రేమ్ వర్క్ ల ప్రకారం మానసిక ఆరోగ్యం అంటే ఏమిటో మనం అర్థం చేసుకోవాలని చెప్పారు.

విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఆరోగ్య సవాళ్లను గుర్తించడానికి, ప్రతిస్పందించడానికి తగిన నైపుణ్యాలు సమకూర్చుకునేలా అధ్యాపకులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా రాహుల్ ఉపన్యసించారు. మానసిక కుంగుబాటుకు సంబంధించిన సంకేతాలు, లక్షణాలను గుర్తించడంలో అధ్యాపకులు అప్రమత్తంగా ఉండాలని, తగిన విధంగా స్పందించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. గీతం ప్రాంగణం లోపల, వెలుపల ఉన్న సహాయక సేవలను విద్యార్థులకు ఎలా సూచించాలో తెలుసుకోవాలని ఆయన హితవు పలికారు.

శారీరక, విద్యా, ప్రవర్తన, భద్రత, అత్యవసర సంకేతాలతో సహా విద్యార్థి బాధపడుతున్నట్టు సూచించే కీలక సూచికలను రాహుల్ మండల్ వివరించారు. అధ్యాపకుల కోసం ఆయన ఆచరణాత్మక కార్యాచరణ ప్రణాళికను అందించారు. విద్యార్థులతో కలగలుపుగా ఉండాలని, ముందే ఓ అభిప్రాయానికి వచ్చినట్టు కాకుండా సంభాషణలను ప్రారంభించాలని, స్వీయ-హాని లేదా ఆత్మహత్య ప్రమాదాన్ని అంచనా వేయాలని, అవసరమైనప్పుడు వృత్తిపరమైన సాయం పొందాలని విద్యార్థులను ప్రోత్సహించాలని అధ్యాపకులకు సూచించారు. ఆచరణాత్మక వ్యూహాలతో పాటు, విద్యార్థులు, అధ్యాపకులు.. ఇద్దరికీ స్వీయ-సంరక్షణ, క్షేమం అభ్యాసాల ప్రాముఖ్యతను కూడా రాహుల్ వివరించారు.

## నాపైకోపంతో లబ్ధిదారులను ఇబ్బంది పెట్టడం సమంజసం కాదు

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, నవంబర్ 25(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వం పెళ్లయిన యువతులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందించాలని నా మీద కోపంతో కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆపకండని, కూకట్ పల్లి నియోజకవర్గంలో నెల రోజులుగా 550 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు నిలిపివేశారు. ఈ మేరకు మంత్రి చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేస్తామని నెల రోజులుగా అధికారులు చెపుతున్నారు. కానీ సంబందిత మంత్రి సమయం ఇవ్వడం లేదని, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ చేసే ఆనవాయితీ ఉందని, కానీ అధికారులు మాత్రం మంత్రి వస్తేనే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అంటున్నారు. ఇదే తంతు నెల రోజులుగా మంత్రి రావడం లేదని, చెక్కులు ఇవ్వడం లేదని అనడం సమంజసం కాదన్నారు. ఎమ్మెల్యే రావడమే అధికారులకు ఇబ్బంది అయితే అధికారులే పంపిణీ చేయండి. రేపు ఉదయం 11 గంటల వరకు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయకపోతే ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు.

## నియోజకవర్గంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కెటాయించాలి

### కూకట్‌పల్లి సిపిఐ మండల కార్యదర్శి జి కృష్ణ



కూకట్ పల్లిబీనవంబర్ 25(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం మండలం పరిధిలో నివసిస్తున్న పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరుతూ సీపీఐ నాయకులు తాసిల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ మేరకు గతంలో మీ సేవలో దరఖాస్తు చేసుకుని ఉన్నారని, గత ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకుని నేటి వరకు ఇండ్లు రాలేదని, దీంతో గత కొంతకాలంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. నిరుపేద కుటుంబాలు ఇండ్ల గురించి కిరాయి కట్టలేని పరిస్థితిలో నిరుపేద కుటుంబాలు అనేకమంది ఉన్నారని, కావున కాంగ్రెస్ ప్రభుత్వమైనా అసలైన నిరుపేద కుటుంబాలకు ఇండ్లు కేటాయించాలని సోమవారం కూకట్ పల్లి మండల డిప్యూటీ తాసిల్దార్ ప్రసన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి సిపిఐ మండల కార్యదర్శి జి కృష్ణ కే. మనోచారి, ఎం. దావీద్ తదితరులు పాల్గొన్నారు.



## వందలాది మంది స్వాములకు నిత్యాన్నదానం

### దేశవ్యాప్తంగా శ్రీ మల్లికార్జున భక్త సమాజం సేవలను విస్తరిస్తాం

### శ్రీ మల్లికార్జున భక్త సమాజం రాష్ట్ర అధ్యక్షులు ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్

ఎల్బీనగర్, వాయిస్ టుడే: శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో గత 13 ఏళ్లుగా మాలధారణ చేసిన వందలాది మంది శివస్వాములకు నిత్యాన్నదానాన్ని ఏర్పాటు చేసి విశేష సేవలు అందిస్తున్నామని శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ అన్నారు. శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో వనస్థలిపురంలో జరుగుతున్న నిత్యాన్నదానంలో భాగంగా ఏలుగని రాఘవ్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం శివస్వాములకు, అయ్యప్ప స్వాములకు, భవాని స్వాములకు, ఆంజనేయ స్వాములకు, ఇతర వందలాది మంది భక్తులకు నిత్యాన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో శివ దీక్షలు, శివ తత్వాన్ని ఇప్పటికే తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తరించడం జరిగిందని, భవిష్యత్తులో దేశవ్యాప్తంగా విస్తరిస్తామని పేర్కొన్నారు. శివ మాలధారణ చేసే స్వాములకు నూతన వస్త్రాలు, మాలలు, వసతి సౌకర్యం కల్పిస్తూ వారికి నిత్యాన్నదానాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మండల కాలం పాటు దీక్షలు చేసిన స్వాములను శ్రీశైలం శ్రీ భ్రమరాంబిక సహిత మల్లికార్జునస్వామి వారి దర్శనార్థం తీసుకెళ్లి స్వామివారి దర్శనం కూడా చేయిస్తున్నామని అన్నారు. మాలధారణ చేసిన స్వాములతో పాటు సామాన్య భక్తులకు కూడా నిత్యాన్నదానం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలుగని రాఘవ్ గౌడ్, ఏలుగని శృతి, స్వాములు నరేందర్, ప్రవీణ్, నిఖిల్, సంజయ్, సురేష్, హర్షిత్, ఆంజనేయులు, సైదులు, వెంకటరావు, మండల అంజి, శ్రీను, శంకర్, బాబు, శ్రీనివాస్, అంజి, అనిల్, కృష్ణ, శివలక్ష్మి, గిరి, నాగ, సూరి, అధిక సంఖ్యలో స్వాములు పాల్గొన్నారు.

## జోనల్ స్పోర్ట్స్ ఛాంపియన్‌గా వనస్థలిపురం నారాయణ పాఠశాల

హైదరాబాద్: నారాయణ పాఠశాలల దిల్‌సుఖ్‌నగర్ జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో వనస్థలిపురం బ్రాంచ్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. నవంబర్ 21, 22 తేదీల్లో జరిగిన ఈ క్రీడాపోటీల్లోని పలు అంశాల్లో విజయాలు నమోదు చేశారు. కబడ్డీ, ఖోఖో, చెస్, క్యారమ్స్, రన్నింగ్ ఈవెంట్లలో అనేక బహుమతులు సాధించి సత్తా చాటారు. అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు నారాయణ పాఠశాల వనస్థలిపురం గ్రౌండ్‌లో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జీఎం గోపాల్‌రెడ్డి, ఏజీఎం హేమాంబర్, ఆర్ఎం రవిప్రసాద్, ప్రిన్సిపల్ భవానీ తదితరులు పాల్గొన్నారు. క్రీడల్లో చక్కటి ప్రతిభ ప్రదర్శించిన చిన్నారులను ఈ సందర్భంగా ప్రశంసించారు. సమష్టిగా రాణించి జోనల్? స్థాయి ఛాంపియన్‌షిప్ సాధించారని.. ఈ విజయంతో పాఠశాల కీర్తిని మరింతగా ఇనుమడింపజేశారన్నారు.




# ఇంద్రేశం చౌరస్తా వద్ద నిరసన తెలిపిన బిజెపి నాయకులు



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్ చెరు పట్టణం నుండి ఇంద్రేశం, పెద్ద కాంజర్ల శివనగర్ మరియు ఇంద్రేశం చౌరస్తా నుండి రామేశ్వరం బండ గ్రామల వరకు రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని మండల అధ్యక్షుడు కావాలి వీరేశం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పటాన్ చెరు పరిధిలోని ఇంద్రేశం చౌరస్తా వద్ద కార్యక్రమానికి విచ్చేసిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, జనరల్ సెక్రెటరీ కొల్కూరి రాజశేఖర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం ఇరువురు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన రోడ్లు మారలేదు పెద్ద వాహనాలతో రోడ్డు పెద్ద గుంతల మయంగా ప్రమాదకరంగా మారిన రోడ్డు, వ్యాపారస్తులకు, మరియు స్కూల్ పిల్లలకు, మండలం నుండి వివిధ గ్రామాల నుండి ప్రతిరోజు వచ్చే పాల వ్యాపారులు పాలు తీసుకు పోవడానికి,ఇబ్బందిగా ఉంది పటాన్చెరు నుంచి పెద్ద కాంజర్ల వరకు 100 ఫీట్ల రోడ్డు వేస్తామని శిలాపలకళకు అంకితమైన నాయకులు, ఇప్పటికైనా ప్రజల అవసరాల మీద దృష్టి పెట్టాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి,జిల్లా జనరల్ సెక్రెటరీ కోలుకూరి రాజశేఖర్ రెడ్డి,సీనియర్ నాయకుడు నర్సింగ్ రావు,అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా,మండల ధ్యక్షుడు వీరేశం, జిన్నారంమండల అధ్యక్షుడు జగన్ రెడ్డి, అమీన్పూర్ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్, పటాన్చెరు పట్టణ అధ్యక్షుడు నరేష్ ముదిరాజ్,మండల ఉపాధ్యక్షుడు ధనుంజయ గౌడ్ మరియు బిజెపి, బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు




## తేజ్ గ్యాన్ ఫౌండేషన్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

హైదరాబాదులో ఘనంగా నిర్వహించారు తెలంగాణ స్పీకర్ సిరి శ్రు మాట్లాడుతూ ఈ తరం పిల్లలు కంప్యూటర్ సెల్ లకు నిమిత్తమై జ్ఞానం లేకుండా మొత్తం జీవితమే సెల్లుగా మారిపోయిన ఈ తరుణంలో జ్ఞానము తపస్సుతో జీవిత జ్ఞానం మానవతా చిన్న పెద్ద జ్ఞానాన్ని లేకుండా పోతున్న ఈతరం వారి కి తీన్ తేజ్ గాన్ ఫౌండేషన్ ద్వారా తపస్సు చేసి మానసిక ఉల్లాసాన్ని చిన్న పెద్దని సద్గుణాలను నేర్పేందుకు తేజ్ ఫౌండేషన్ ప్రయత్నం చేస్తుందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖముక్తులు అఖిల రాఘవేంద్ర, అల్లూరి మధుమతి, వెల్లాల శ్రీ కాంత్, తెలంగాణ స్పోర్ట్స్ ప్రోగ్రెషన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ ప్రధాన కార్యదర్శి దుంపల రూపేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

అమీన్పూర్: నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ సిద్ధార్థ కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయం పనులకు సోమవారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దైవచింతన ద్వారా మానసిక ప్రశాంత కలుగుతుందని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 200కు పైగా దేవాలయాలు నిర్మించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఈర్ల శ్రీకాంత్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## మాధారం గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొన్న : కాట శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: జిన్నారం మండలం మాదారం గ్రామంలోని కోలన్ అనంతరెడ్డి గార్డెన్స్ లో కోలన్ చంద్రపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ . ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య వైద్యం అందించాలి

ఇబ్రహీంపట్నం: నవంబర్ 25, వాయిస్ టుడే: ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య వైద్యం అందేలా ప్రభుత్వం చొరవ చూపాలని డిఎస్పి నాయకులు అన్నారు. సోమవారం ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు రాష్ట్ర కార్యదర్శులు అబ్దుల్ రెహమాన్, రాఘవేంద్ర ముదిరాజ్, రాష్ట్ర నాయకులు తులసిగారి రవీందర్ పాల్గొని ధర్నా చేపట్టారు. డి.ఎస్.పి నాయకులు మాట్లాడుతూ పేద మధ్యతరగతి వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం రంగారెడ్డి కలెక్టరేట్ ముందు ధర్నా చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలైన బీసీ ఎస్టీ ఎస్సీ వర్గాలకు సరైన వైద్యం విద్య అందక కార్పొరేట్ స్థాయిలో వైద్యం చేయించుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని, సరైన ఉపాధి లేక పలు వర్గాల ప్రజలు వలస కార్మికులై ఇతర రాష్ట్రాలకు వెళుతున్నారని అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఉచిత విద్య అందించాలి. లేదా ప్రతి విద్యార్థికి కేజీ నుంచి పీజీ విద్యకు సంవత్సరానికి లక్ష రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలి. పేద మధ్యతరగతి కుటుంబాలకు కార్పొరేట్ దవఖానాలలో నాణ్యమైన ఉచిత వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలందరికీ వారి వారి అర్హతలను బట్టి గౌరవప్రదమైన ఉపాధి కల్పించాలి. 25%విద్యకు, 25%వైద్యానికి, 25%ఉపాధికి నిధులు వార్షిక బడ్జెట్లో కేటాయించాలి. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరా వ్యవసాయ భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్నికి తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కన్వీనర్లు గంటలవెల్లి రాకేష్, గుండ్రపల్లి అమరేందర్, జిల్లా నాయకులు వంకేశ్వరం రమేష్, నర్సిరెడ్డి, భవాని శేఖర్, గజ్జల భాస్కర్, నరేష్, లింగస్వామి, స్టాలిన్ రవీంద్ర, శ్రీకాంత్, అనోక్, మహిపాల్, డిఎస్పి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## పేదలకు చేయూతనిస్తా

**పేద మహిళ చికిత్స కోసం రూ.20వేల చెక్కు అందజేత**

**భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి సేవలను కొనియాడిన స్థానికులు**

నారాయణపేట, వాయిస్ టుడే: ఆపదలో ఉన్న పేదలకు చేయూతనిచ్చేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా నారాయణపేట బీసీ కాలనీకి చెందిన సల్ల మానిగప్ప-మాసమ్మ దంపతులు. గత కొంతకాలంగా మాసమ్మ మానసిక స్థితి బాగాలేదు. ఇటీవల మాసమ్మ ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. కాలిన గాయాలతో ఉన్న ఆమెను గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. మాసమ్మకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మాసమ్మది పేద కుటుంబం కావడంతో సహాయం చేయాలని కోరుతూ ఎస్సీ ఉపకులాల ఐక్య వేదిక నారాయణపేట జిల్లా అధ్యక్షులు సల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డిని సంప్రదించారు. మాసమ్మ ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితిని రాజ్ కుమార్ రెడ్డి తెలుసుకున్నారు. మాసమ్మకు మెరుగైన చికిత్స చేయించేందుకు గాను రూ.20వేల చెక్కును రాజ్ కుమార్ రెడ్డి అందజేశారు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కటిక పేదరికంతో బాధపడుతున్న మాసమ్మ మానసిక స్థితి బాగాలేని కారణంగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని తెలుసుకొని ఆమెకు మెరుగైన చికిత్స కోసం రూ.20 వేలను అందజేయడం జరిగిందని తెలిపారు.

**రాజ్ కుమార్ రెడ్డి సేవలు అభినందనలు: సల్ల వెంకటేష్**

పేదలను ఆదుకునేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజకుమార్ రెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమని ఎస్సీ ఉపకులాల ఐక్య వేదిక నారాయణపేట జిల్లా అధ్యక్షులు సల్ల వెంకటేష్ కొనియాడారు. తమ ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది పేదలకు చేయూతనిచ్చి ఆర్థికంగా ఆదుకున్నారని అన్నారు. మాసమ్మ మానసిక స్థితి, అనారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని విషయాన్ని తెలియజేసిన వెంటనే మానవతా దృక్పథంతో మాసమ్మకు మెరుగైన వైద్యం కోసం రూ.20వేలను అందజేయడం సంతోషకరమని అన్నారు. రాజ్ కుమార్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని సేవలు చేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మానిగప్ప, తిప్పన్న, బాలాజీ, సుదర్శన్ రెడ్డి, హన్మంతు, సంతోష్, శివరాజ్, రాజు, ముగ్గు గోవింద్, రవి, సిరిగిరి వెంకటేష్, స్థానికులు పాల్గొన్నారు.



## గర్భిణుల ఆరోగ్యానికి పోషకాహారం అవసరం

వాయిస్ టుడే- తొర్రూర్ నవంబర్ 25: గర్భిణులు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పి.సుగుణాకర్ రాజు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దవంగర ఆధ్వర్యంలో స్థానికుడు పారుపల్లి అప్పయ్య వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుమారుడు ఫార్మసిస్ట్ పారుపల్లి మహేశ్వర్ సహకారంతో మంగళవారం డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు పోషకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుగుణాకర్ రాజు మాట్లాడుతూ...పోషకాహార లోపం వల్ల గర్భిణీలు రక్తహీనత సమస్య ఎదుర్కొంటున్నారని, దాన్ని అధిగమించేందుకు పోషకాహారం తీసుకోవడం తప్పనిసరని పేర్కొన్నారు.మహిళ గర్భం దాల్చినప్ప టి నుంచి బిడ్డకు జన్మనిచ్చే వరకు ఎలాంటి ఆరోగ్య సమ స్యలు తలెత్తకుండా ఉండేందుకు సమతుల ఆహారం తీసుకోవాలన్నారు.పారుపల్లి మహేశ్వర్ తండ్రి అప్పయ్య జ్ఞాపకార్థం పలు సేవలు చేయడం ప్రశంసనీయమన్నారు. పోషకాహారం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జడ్ సీ రేగూరి శ్రీదేవి,పెద్ద వంగర అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్, వైద్యులు మీరాజ్, కిరణ్ కుమార్, ప్రియాంక, శంకర్, లయన్స్ ప్రతినిధులు రేగురి వెంకన్న,తీగల అమృతారెడ్డి,స్థానికులు జలగం సతీష్, ఎడ్ల రాజిరెడ్డి, ఎడ్ల యాకూబ్ రెడ్డి, బొమ్మగాని మహేష్,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పిఎస్ఆర్ విద్యార్థులు ఎంపిక

వాయిస్ టుడే తొర్రూర్ నవంబర్ 25: రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు తొర్రూరు మండలంలోని వెలికట్ట శివారు పరిధిలో ఉన్న పిఎస్ఆర్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు తెలిపారు. సోమవారం స్థానిక పాఠశాలలో రాష్ట్రస్థాయి పోటీలలో ఎంపికైన,జిల్లాస్థాయిలో పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 22న మహబూబాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన అండర్ 8,10,12 బాల,బాలికల సబ్ జూనియర్ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో తమ పాఠశాలకు చెందిన నలుగురు రాష్ట్రస్థాయికి ఎంపిక కాగా,మరో 20 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో పథకాలు సాధించారని తెలిపారు,రాష్ట్రస్థాయికి ఎంపికైన వారిలో 6వ తరగతి విద్యార్థి గుగులోతు ప్రదీప్ 100 మీటర్లు, 6వ తరగతి విద్యార్థిని ధరావత్ ముక్తేశ్వరి 600 మీటర్లు,7వ తరగతి విద్యార్థి బానోత్ చరణ్ షాట్ పుట్,5వ తరగతి విద్యార్థి బానోతు రుషేంద్రనాథ్ జావేల్ త్రో పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.ఈ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు డిసెంబర్ 1న మంచిర్యాలలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు.రాష్ట్రస్థాయికి ఎంపికైన, జిల్లాస్థాయిలో పథకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సోమేశ్వరరావు, ప్రిన్సిపాల్ బీనా రాజి,పిఈటి సోమన్న,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# నిబద్ధత, క్రమశిక్షణకు మారుపేరు సగరులు, సగర కులస్తుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడతా

### - పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



శేరిలింగంపల్లి, నవంబర్ 25(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్ లో కాలనీ లో గల సగర సంఘం కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు భవనం కార్పొరేటర్ రోజా దేవి రంగారావుతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ అన్ని కులాల అన్ని వర్గాల శ్రేయస్సు కోసం ప్రభుత్వం పాటుపడుతోందని, నిబద్ధత క్రమశిక్షణకు మారుపేరైన సగరుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటు పడతానని పిఎసి చైర్మన్ గాంధీ తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాల, అన్ని కులాల శ్రేయస్సు కోసం పాటుపడుతోందని చెప్పారు. ప్రధానంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో సగర కులస్తులతో తనకు అవినాభావ సంబంధాలు ఉన్నాయని చెప్పారు. క్రమశిక్షణతో పాటు నిబద్ధతతో సగర కులస్తులు వ్యవహరిస్తూ ఉంటారన్నారు. మిగతా కుల సంఘాలకు సగర సంఘ వారు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. నిరంతరం తాను నియోజకవర్గ అభివృద్ధి పైనే దృష్టి పెడతానని అందులో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నానని చెప్పారు. గత 50 ఏళ్లలో జరగని అభివృద్ధిని తాను ఎమ్మెల్యే అయిన తర్వాత చేపట్టి శేరిలింగంపల్లి నియోజకవర్గం ముఖచిత్రాన్ని అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మార్చి వేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ తనకు మద్దతు తెలిపి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రజలకు రుణపడి ఉంటూ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సగర మహిళా సంఘం వారు మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రానికి కుట్టు మిషన్లు ఇవ్వవలసిందిగా అభ్యర్థించగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. అలాగే సగర మహిళ భవనం నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తానని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హామీ ఇచ్చారు. పేద ,మధ్య తరగతి ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని , తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలకు అన్ని వర్గాలకు ప్రాధాన్యతను కల్పిస్తూ ఆత్మగౌరవంతో బ్రతికే విధంగా సంక్షేమ ఫలాలను అందిస్తుందని అన్నారు. అన్ని వర్గాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే ఆర్థిక సమానత్వంతో పాటు సమాజంలో సామాజిక సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్రంలో సగర జాతికి తగిన ప్రాధాన్యత ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుందని తెలిపారు. ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు , జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా భవనం నిర్మించేందుకు సంతోషంగా ఉందన్నారు. సగరుల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని, మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని ,ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తానని గాంధీ పేర్కొన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని గాంధీ తెలిపారు. డివిజన్ మరియు నియోజకవర్గ అభివృద్ధికి శాయ షెక్తుల కృషి చేస్తానని గాంధీ తెలిపారు. ఈ సందర్బంగా సగర సంఘం సభ్యులు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే సగర సంఘం భవనం కు నిధులు కేటాయించి సహకరించిన ఎమ్మెల్యే గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని ,అదేవిధంగా ఎమ్మెల్యే గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు .

ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సగర సంఘం ప్రధాన కార్యదర్శి ఆస్కానీ శ్రీనివాస్ సాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు,సగర ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఆస్కానీ మారుతి సాగర్, జగద్గిరిగుట్ట సగర సంఘం అధ్యక్షులు ఆస్కానీ కొండయ్య సాగర్, కోశాధికారి కొమ్ముల రాజేష్ సాగర్, సాగర సంగం రాష్ట్ర నాయకులు కే పి రామ్ సాగర్, రమేష్ సాగర్, కె.పి రాములు సాగర్, ఎం రాములు సాగర్, జి సత్యనారాయణ సాగర్ మరియు గౌరవ సలహాదారులు, సగర మహిళా సంఘం అధ్యక్షురాలు జి కుసుమసాగర్, కోశాధికారి సిహెచ్ జ్యోతి సాగర్, వార్డు కమిటీ సభ్యులు చంద్రమోహన్ సాగర్, యువజన సంఘం అధ్యక్షులు ఎం మురళి సాగర్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ శేఖర్ సాగర్, కోశాధికారి సంపత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మితేనే బోనస్

### తొర్రూర్ మార్కెట్ చైర్మన్ హనుమాడ్ల తిరుపతిరెడ్డి



వాయిస్ టుడే- తొర్రూర్ నవంబర్ 25: రైతులు తమ సన్నధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముతేనే ప్రభుత్వం ఇచ్చే 500 రూపాయల బోనస్ రైతుల ఖాతాల్లో జమ అవుతుందని తోరూర్ మార్కెట్ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి అన్నారు సోమవారం మండలంలోని ఫతేపురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ప్రారంభించి మాట్లాడారు, రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోని అమ్ముకొని లబ్ధి పొందాలని సూచించారు అలాగే నిర్వాహకులకు త్వరగా కంట్రాలు నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, హనుమాన్ల నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్,, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, తూణం శ్రావణ్, ప్రభాకర్ రెడ్డి, పెద్ది ప్రవీణ్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## లగచర్ల బాధితులకు మద్దతుగా బిఆర్ఎస్ మహాధర్నాలో పాల్గొన్న ఎంపీ రవిచంద్ర

ఉమ్మడి వరంగల్ జిల్లా (వాయిస్ టుడే ) నవంబర్ 25 : వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లగచర్ల పరిసర గ్రామాలు, గిరిజన తండాలలో ఫార్మా కంపెనీలు ఏర్పాటుకు రైతులకు ఏమాత్రం ఇష్టం లేకున్నా కూడ ప్రభుత్వం బలవంతంగా భూములను స్వాధీనం చేసుకుంటూ రైతులపై అక్రమ కేసులు బనాయిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న దమనకాండకు వ్యతిరేకంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకరరావు, సత్యవతి రాథోడ్,రెడ్యానాయక్, జగదీష్ రెడ్డి,అసెంబ్లీ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,మాజీ ఎంపీలు మాలోతు కవిత,బాల్క సుమన్ తదితరులతో కలిసి మహబూబాబాద్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న చౌరస్తాలో సోమవారం నాడు నిర్వహించిన మహాధర్నాకు యం పి వద్ది రవి చంద్ర హాజరయ్యారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం లగచర్లలో ఫార్మా కంపెనీల ఏర్పాటు పేరుతో పేద దళిత, గిరిజన రైతుల భూముల్ని బలవంతంగా స్వాధీనం చేసుకుంటూ అమానుషంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ ఈ మహాధర్నా నిర్వహించింది. ఈ మహాధర్నాకు గిరిజనులు, రైతులు, మహిళలు,యువత,బీఆర్ఎస్ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి ప్రభుత్వ దమననీతికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలివ్వడంతో మహబూబాబాద్ దద్దరిల్లింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి,పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఐపీఎస్ మాజీ అధికారి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ పెద్ద సంఖ్యలో టిఆర్ఎస్ శ్రేణులు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



## మారిపెల్లి స్వాతి గోపి పుట్టిన రోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

వాయిస్ టుడే తొర్రూర్ నవంబర్ 25: తొర్రూరు పట్టణానికి చెందిన మారిపెల్లి స్వాతి గోపి పుట్టిన రోజు సందర్భంగా మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం రూ. 25వేల విలువ చేసే బోరు బావి మోటర్ అందజేయడం జరిగింది. అనంతరం పాలకేంద్రం వద్ద ఉన్న స్నేహ నివాస్ లో పిల్లలు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ తొ పాటు సంస్థ ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు వచ్చిన కేంద్ర ప్రభుత్వ సెక్రటేరియట్ అధికారులు

### వారితో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 25: జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సంక్షేమ, అభివృద్ధి పథకాలు సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. వివిధ పథకాల అధ్యయనం తో పాటు చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక ప్రాశస్త్యం కలిగిన వరంగల్ నగరం, నర్సంపేట ఇకో టూరిజం సందర్శించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సెక్రటేరియట్ కు చెందిన ఎనిమిది మంది డి లెవల్ అధికారుల బృందం శిక్షణ కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలో ప్రజల సామాజిక, ఆర్థిక అంశాల అధ్యయన నిమిత్తం జిల్లాకు రాగా, సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో కలెక్టర్ వారితో ముఖాముఖి మాట్లాడారు.

వరంగల్ జిల్లాలో వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి సంస్థ, మహిళ శిశు సంక్షేమం, మిషన్ భగీరథ తదితర శాఖలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఆయా శాఖల అధికారులు వివరించారు. కాగా కేంద్ర ప్రభుత్వ డి లెవల్ అధికారుల బృందం నవంబర్ 24 నుండి డిసెంబర్ 6వ తేదీ వరకు హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ నిమిత్తం రాగా, వరంగల్ జిల్లా లో ప్రజల జీవన పరిస్థితుల అధ్యయనం నిమిత్తం ఈనెల 25 నుండి డిసెంబర్ 3వ తేదీ వరకు జిల్లాలోని ఎంపిక చేసిన గ్రామాలలో పర్యటించనున్నారు. నర్సంపేట, వర్ధన్నపేట మండలాల్లోని లక్నేపల్లి, మాగ్దూము పూర్, గ్రామాల్లో, మున్సిపాలిటీలో లలో పర్యటించి అక్కడి ప్రజల జీవన పరిస్థితులు, సామాజిక, ఆర్థిక అంశాలపై అధ్యయనంతో పాటు అక్కడే బస చేయనున్నారు. కాగా ఈ బృందానికి నోడల్ అధికారిగా డిఆర్డిఓ కౌసల్యాదేవి వ్యవహరించనున్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి, డిఎంహెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, మిషన్ భగీరథ ఈఈ వెంకటరమణ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా శిక్షణ కేంద్రం ప్రాంతీయ మేనేజర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# స్వామి ప్రశాస్త్యాన్ని రాష్ట్ర వ్యాప్తం చేయాలి: ఎమ్మెల్యే కడియం

**భక్తులకు మెరుగైన సౌకర్యాలు, వసతులు కల్పించాలి**

**ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలి**

**చిల్పూర్ ఆలయ ధర్మ కర్తల కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో కడియం శ్రీహరి**

ఉమ్మడి వరంగల్, నవంబర్ 25(వాయిస్ టుడే): రమణీయమైన ప్రకృతి ఒడిలో కొలువుదీరిన శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ప్రశాస్త్యాన్ని రాష్ట్ర వ్యాప్తం చేయాలని ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మ కర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు. అనంతరం ఆలయ ధర్మ కర్తల కమిటీ చైర్మన్ మరియు సభ్యులతో ఆలయ ఈవో, ఎండోమెంట్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు



మరియు కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. నూతన కమిటీ దేవస్థాన అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని గొప్ప ఆలయంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. దేవాలయ అభివృద్ధికి నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఆలయ ప్రతిష్టకు భంగం కలగకుండా పవిత్రతను కాపాడాలని, ఆలయ పరిసర ప్రాంతాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఎండోమెంట్ అధికారులు, పూజారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దత్తాత్రేయ ఉత్సవాలకు మంత్రి, ఎమ్మెల్యేకు ఆహ్వానం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 25: బోయినపల్లి మండలం వరదవెల్లి లో డిసెంబర్ 14 నుండి 16 వరకు జరిగే దత్త జయంతి ఉత్సవాలకు రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను అలాగే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యము లను వరదవెల్లి దత్తాత్రేయ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. స్వయంభుగా వెలిసిన దత్తాత్రేయని 44వ జయంతి ఉత్సవాలు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు మూడు రోజులపాటు దత్తాత్రేయ ఆలయానికి వెళ్లేందుకు బోట్ సౌకర్యాన్ని కల్పించినట్లు వారు తెలిపారు.



## ఆశా వర్కర్లను ఆదుకోండి

**కనీస వేతనాన్ని అమలు చేయించండి**

**హెల్త్ కార్డులు ఇప్పించండి.. కేంద్రమంత్రికి ఆశా వర్కర్ల వినతి**

**రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ**

కరీంనగర్ నవంబర్ 25(వాయిస్ టుడే)తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల(ఆశా) న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈరోజు కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రబియా బేగం, దోసపాటి సరితతోపాటు పలువురు నాయకులు బండి సంజయ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. గత 18 ఏళ్లుగా ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానకర్తలుగా పనిచేస్తూ శిశు మరణాలను తగ్గించడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నామని, ప్రభుత్వ పథకాలు అమలు, సర్వే కార్యక్రమాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. అయినప్పటికీ కనీస వేతనం అమలుకాక, ఉద్యోగ భద్రత లేక చాలీచాలనీ వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్త్ కార్డులు కూడా లేకపోవడంతో అనారోగ్యం పాలైతే ఆసుపత్రి చికిత్స చేయించుకునేందుకు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. తమ సేవలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నెలసరి వేతనం రూ.18 వేలుగా నిర్ణయించి అమలయ్యేలా చూడాలని కేంద్ర మంత్రిని కోరారు. అట్లాగే ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇప్పించాలని, ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రతినెలా 4 సెలవులు ఇవ్వాలని కోరారు. లెప్రసీ, టీబీ కార్యక్రమాలు నిర్వహిస్తే తగిన డబ్బులు చెల్లించేలా సర్క్యులర్ ఇప్పించాలని వేడుకున్నారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి ఆశా వర్కర్ల డిమాండ్లు న్యాయమైనవేనని పేర్కొన్నారు. కనీస వేతనం అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేలా క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు.



## తెలంగాణ ఉద్యమకారుల మహా పాదయాత్రను విజయవంతం చేయండి

**తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు**

ఖమ్మం బ్యూరో నవంబర్ 25(వాయిస్ టుడే): ఖమ్మం నగరంలో అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నసరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు హాజరై మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు ఫోరం ఆధ్వర్యంలో కరీంనగర్ నుండి వేములవాడ వరకు ఈనెల 27 , 28 తేదీ లలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి అని కోరుతూ ఈ మహాపాద యాత్ర చేయడం జరుగుతుంది . ఈ పాదయాత్ర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వం లో ప్రారంభం కాబోతుంది . కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టో లో పొందుపరిచిన హామీలైన ప్రతి ఉద్యమకారుడు కి 250 చ.గ. ల ఇంటి స్థలం తో పాటు గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయల పెన్షన్ మంజూరు చెయ్యాలని మరియు తదితర డిమాండ్ ల అమలుకై ఈ మహాపాదయా త్ర ను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు . ఈ మహాపాద యాత్ర విజయంతం చేయుటకై ఉమ్మడి ఖమ్మం జిల్లా లోనీ తెలంగాణ ఉద్యమకారులు అందరూ పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం కి కనువిప్పు కలిగేలా జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు . ఈ కార్రృమంలో రవిచంద్ర చౌహాన్ , రాచమల్లు ఉమా యాదవ్ , వద్దే బోయిన వరలక్ష్మి , పెళ్లూరి విజయ కుమార్ , కామని అనంతలక్ష్మి , స్వరూప , పద్మ,ధనలక్ష్మి , ఆకారపు కృష్ణ వేణి, యకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో అర్జీలను స్వీకరించిన అదనపు కలెక్టర్‌లు



ఖమ్మం బ్యూరో నవంబర్ 25(వాయిస్ టుడే): ప్రజావాణి అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేట గ్రామానికి చెందిన కూచిపూడి సన తన ఇల్లు వరదల్లో కొట్టుకొని పోయిందని, తన పేరు సెకండ్ లిస్టులో సీరియల్ నెంబర్ 81 లో ఉన్నదని, తనకు ఇంతవరకు ఎటువంటి సహాయం రాలేదని, తనకు సాయం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం కైకొండాయి గూడెంకు చెందిన కట్ల రమాదేవి తనకు ప్రభుత్వ ఆసుపత్రిలో మూడవ కాన్పు జరిగిందని, బాబుకు బర్త్ సర్టిఫికెట్ జారీ చేయడం లేదని, దీని గురించి చాలా రోజులుగా కార్యాలయాల చుట్టూ తిరుగు తున్నామని బర్త్ సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారి, ఖమ్మంకు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. వేంసూరు మండలం కొత్త చౌడవరం గ్రామానికి చెందిన జి.శ్రీను తనకు దివ్యాంగుల కోటాలో చిన్న ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ, పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కొణిజర్ల మండల కేంద్రానికి చెందిన కొర్లపాటి ధనమ్మ తనకు ఇంటి స్థలం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ పరిశీలించి అవకాశం మేర చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన తుంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం బ్యూరో నవంబర్ 25(వాయిస్ టుడే): ఖమ్మం: ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలకు ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సోమవారం పంపిణీ చేశారు. మధిర నియోజకవర్గానికి సంబంధించి చెక్కులు మంజూరు కాగా.. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై..అందజేశారు. మధిర, ముదిగొండ, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని మండలాల నుంచి 25 మందికి మొత్తం రూ. 5 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ.. సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నామని, అంతా ధైర్యంగా ఉండాలని అభయమిచ్చారు.

ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దేవరపల్లి అనంతరెడ్డి, బోనకల్ మండల నాయకులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు సీతారాములు, మేఘటి శ్రీనివాస యాదవ్, జూలకంటి సంజీవరెడ్డి, మందడపు శ్రీనివాసరావు, రావులపాటి శ్రీనివాసరావు, ఉదయ్ కుమార్, మైనారిటీ నాయకులు మాజిద్, తదితరులు పాల్గొన్నారు.





## అంతర్జాతీయ క్రికెట్ టోర్నమెంట్‌కు సెలెక్ట్ అయిన వాల్మీకి నందిని హై స్కూల్ విద్యార్థులు

కరీంనగర్ నవంబర్ 25(వాయిస్ టుడే)టి10 టెన్నిస్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించే అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్ కు కరీంనగర్ కు చెందిన వాల్మీకి నందిని హైస్కూల్ నుండి నగవత్ అన్వేష్ నాయక్, ( ఆల్ రౌండర్ గా ) మలోత్ రాజేష్ నాయక్,(బ్యాట్స్ మాన్ గా ) బుక్య అజయ్ నాయక్,(కిపర్ గా) గూగులోత్ ఆకాష్ నాయక్,(బౌలర్ గా) గూగులోత్ సంజయ్ నాయక్,(బ్యాట్స్ మెన్ గా) సెలెక్ట్ కావడం జరిగింది దీనికి సంబంధించిన మ్యాచులు లక్నోలో జనవరి 7 నుండి 10 వరకు జరగనున్నాయి.ఇందులో సెలెక్ట్ అయిన విద్యార్థులను వాల్మీకి నందిని హై స్కూల్ కరస్పాండెంట్ యాదగిరి శేఖర్ రావు గారు,లావణ్య (పి ఈ టి) మేడం,స్థానిక కార్పొరేటర్ గంట శ్రీనివాస్ అభినందించారు.




## భాషతో పాటు భావ వ్యక్తీకరణ ముఖ్యం

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ నవంబర్ 25(వాయిస్ టుడే)విద్యార్థులకు భాషతోపాటు భావవ్యక్తీకరణ, విషయం పట్ల అవగాహన చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను టి.ఈ.డి (టెక్నాలజీ ఎంటర్టైన్మెంట్ డిజైన్) “స్టూడెంట్స్ టాక్” కార్యక్రమానికి పంపేందుకు పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మండల స్థాయిలో ప్రభుత్వ విద్యార్థుల ఎంపిక కార్యక్రమం మంకమ్మ తోటలోని ప్రభుత్వ (దనగర్వాడి) పాఠశాలలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ విద్యార్థులతో సంభాషించారు. తెలుగుతో పాటు ఆంగ్లభాష కూడా నేర్చుకోవడం చాలా ముఖ్యమన్నారు. మన భావాలను సంస్కృతిని ప్రపంచం ముందుకు తీసుకువెళ్లేందుకు ఆంగ్లభాష తోడ్పడుతుందని తెలిపారు. టీఈడీకి ఎంపిక కాకపోయినా విద్యార్థులు ఇప్పుడు నేర్చుకున్న విషయాలు వారికి జీవితంలో ఉపయోగపడతాయని తెలిపారు. ఓటమితో నిరాశపడకుండా ప్రయత్నిస్తే విజయం తప్పక సాధిస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలిక ఎప్పటికైనా ప్రపంచ వేదికపై ఉపన్యాసం ఇవ్వాలని తన కోరికగా ఆకాంక్షించారు. ప్రపంచ స్థాయిలో విద్యార్థుల ఉపన్యాసానికి వేదికగా ఉన్న టీ.ఈ.డికి ఎంపిక కోసం మొట్టమొదటిసారిగా కరీంనగర్ జిల్లా నుండి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను పంపేందుకు ఈ ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావు, మండల విద్యాధికారి అబ్దుల్ అజీమ్, సర్వ శిక్ష అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## రైతులతో కూర్చొని కష్టనష్టాలను విచారించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం బ్యూరో నవంబర్ 25(వాయిస్ టుడే): సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తల్లాడ మండల కేంద్రంలో పర్యటించి మంగాపురం రోడ్డులో ఉన్న తమ్మిశెట్టి లక్ష్మీనర్సయ్య రైతు పొలంలో జరుగుతున్న వరి పంట కోతలను పరిశీలించి, అక్కడున్న రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని వరి కోతల మిషన్ పై కూర్చొని వరి కోతలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ధాన్యం పంట విస్తీర్ణం, వస్తున్న దిగుబడి, కొనుగోలు ప్రక్రియ ఎలా జరుగుతుంది, ధాన్యం డబ్బులు సకాలంలో వస్తున్నాయా, రైస్ మిల్లర్ల దగ్గర ఏదైనా కోతలు జరుగు తున్నాయా, అధికారుల స్పందన వంటి వివరాలను తెలుసు కున్నారు. వరి కోతల యంత్రం తమిళనాడు నుంచి వచ్చిందని తెలుసుకున్న కలెక్టర్ గంట సమయానికి ఎంత విస్తీర్ణంలో పంట కోత జరుగుతుంది, ఎంత డబ్బులు అవుతాయి వంటి వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతు పొలంలో గట్టు పై రైతులతో కూర్చొని మాట్లాడారు. సాగు నీటి వసతి ఎలా ఉంది, విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నాయా, గ్రామాలలో త్రాగు నీటి సరఫరా సరిగా జరుగుతుందా వంటి అంశాలను ఆరా తీశారు. ధరణి కి సంబంధించి సమస్యలు ఉన్నాయా అని అడిగి, కలెక్టరేట్ లో ధరణి సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, దరఖాస్తుల సమర్పణ విషయంలో వారి సహకారం తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వం అవసరమైన వసతులు కల్పిస్తుందని, ప్రైవేట్ కు దీటుగా విద్యా బోధన చేస్తున్నామని, ప్రభుత్వ వ్యవస్థలపై విశ్వాసం ఉంచి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజోద్దీన్, వ్యవసాయ విస్తరణ అధికారులు బి. మురళీకృష్ణ, బి. సాయి కుమార్, జి. శివకుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరా మహిళా శక్తి యూనిట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

ఖమ్మం బ్యూరో నవంబర్ 25(వాయిస్ టుడే): స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారవేత్తలుగా ఆలోచన చేసి, యూనిట్లను లాభదాయకం చేయడానికి చర్చించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, తల్లాడ మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి క్రింద ఏర్పాటుచేసిన దేవహత్రేయ ఫ్యాన్సీ జనరల్ స్టోర్ ను ప్రారంభించారు. జనరల్ స్టోర్ ప్రోప్రయిటర్ దేవసుధ ని స్టోర్ లో ఏమేం అందుబాటులో ఉంచారు, ఎంత ఋణం తీసుకున్నారు, ఇదివరకు వ్యాపార అనుభవం తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాంతంలో డిమాండ్ ఉన్న వస్తువుల అమ్మకం చేయాలని, వినియోగదారునికి అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ అన్నారు. వ్యాపార అభివృద్ధి కి ఇంకనూ చేయాల్సిన పనుల గురించి ఆడిగారు. లాభదాయకంగా స్టోర్ నడిచేలా అధికారులచే అందాల్సిన సహాయ సహకారాలు అందుతాయన్నారు. అనంతరం తల్లాడ మండలం అంజనాపురం గ్రామాన్ని కలెక్టర్ సందర్శించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో కూర్చొని మాట్లాడారు. వెదురుతో చాటలు, బుట్టలు, చేతి విసనకర్ర, అలంకరణ సామాగ్రి తయారీని పరిశీలించారు. మేదరి వృత్తిలో ఉన్నవారి గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమేం వస్తువులు తయారు చేస్తుంది, తయారీకి సమయం, ఖర్చు, ఇంతకు అమ్ముతున్నది, ఎక్కడ అమ్ముతున్నది అడిగి తెలుసుకున్నారు. తయారీకి ఖర్చు కంటే తక్కువ ధరకు అమ్మడం గ్రహించి, మధ్యవర్తులు లేకుండా నేరుగా వినియోగదారులకు అమ్మితే లాభం వస్తుందని, ఇందుకు షెడ్లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఖమ్మం టిటిడిసి సమీపంలో డ్వాక్రా బజార్ త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు, ఇట్టి ఉత్పత్తులను డ్వాక్రా బజార్ లో నేరుగా అమ్ముకుంటే లాభదాయకంగా ఉంటుందని కలెక్టర్ అన్నారు.

ఖమ్మం బ్రాండ్ ఏర్పాటు చేస్తామని, ఖమ్మం లో ఉత్పత్తులకు మేడ్ ఇన్ ఖమ్మం అని, ఖమ్మం బ్రాండ్ ప్రచారం చేస్తామని కలెక్టర్ అన్నారు. మహిళా శక్తి ద్వారా యూనిట్ల స్థాపనే కాక, స్థాపించిన యూనిట్లు లాభదాయకంగా నడిచేలా ప్రణాళిక చేస్తామన్నారు. మహిళలతో గ్రామాల్లో ఇబ్బందులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుకు ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే దరఖాస్తులు స్వీకరించి అర్హులకు అందజేస్తామన్నారు. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. పాఠశాలలో ఇంకనూ అవసరం అయితే టీచర్లను ఏర్పాటుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎస్. సన్యాసయ్య, తల్లాడ ఎంపిడివో చంద్రమౌళి, డిపిఎం లు దర్గయ్య, శ్రీనివాస్, గ్రామ దీపిక విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ఖమ్మం బ్యూరో నవంబర్ 25(వాయిస్ టుడే): సోమవారం మంత్రి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులతో కలిసి ఖానాపురం హవేలీ నాల్గవ డివిజన్ లో 15వ ఆర్థిక సంఘం నిధులు కోటి 43 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జి౦1 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన ప్రతిసారి అన్ని ప్రాంతాల ప్రజల అవసరాల మేరకు పనులు చేస్తున్నామని, ఎటువంటి రాజకీయ వివక్ష లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఖమ్మం నగరంలో మనం అనుకున్న అభివృద్ధి పనులు మొత్తం ఒకే రోజు చేయలేమని, ఒక పని తర్వాత మరోకటి అభివృద్ధి నిధులు సర్దుబాటు చేసుకుంటూ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఖమ్మం నగర ప్రధాన సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నుంచి నిధులు తీసుకుని వచ్చి పరిష్కరిస్తానని అన్నారు. మొక్కల పెంపకం వాటి సంరక్షణ, కలెక్టరేట్ వరకు మొక్కలు పెంచి గ్రీనరీగా ఉంచాలని మంత్రి స్పష్టం చేశారు.

మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, నాలుగో డివిజన్ లో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెట్టడం చాలా ఉపయోగకరంగా ఉంటుందని, చాలా మంది గ్రానైట్ ఫ్యాక్టరీలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నారని, వారికి ఈ హెల్త్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల సమయంలో మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో ఖమ్మం నగరం అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు మంత్రి శంకుస్థాపన చేశారని, ఈ పనులను సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యతతో సకాలంలో చేపట్టేలా నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి అలియాస్ అయ్యప్ప రెడ్డి, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ప్రజా ప్రతినిధులు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి, మునిసిపల్ ఇఇ లు కృష్ణాలాల్, రంజిత్, డిఇ ధరణి కుమార్, ఏఇ యాకూబ్ వలీ, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్

వాయిస్ టుడే నవంబర్ 25( సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో గత వారం రోజుల క్రితం నరిగే సత్తయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. నరిగే కరుణాకర్ నరిగే కనకయ్య నరిగే మల్లేశం మహేష్ వున్నారు.



# మండల స్థాయి సమస్యలు మండలాల్లోనే పరిష్కారం అవ్వాలి

### .. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం బ్యూరో నవంబర్ 25(వాయిస్ టుడే): మండల స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలు, మండలాల్లోనే పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టర్, తల్లాడ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తల్లాడ మండలానికి సంబంధించి కలెక్టరేట్ కు గత ప్రజావాణి లో 19 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 10 దరఖాస్తులు మండల స్థాయిలోనే పరిష్కారం అయ్యేవని తెలిపారు. దరఖాస్తుల గురించి కలెక్టర్, ఇంచార్జ్ తహసీల్దార్ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.



మండలంలో సర్వే ప్రక్రియ పురోగతి పై ఆరా తీశారు. సర్వే తుది దశలో ఉన్నట్లు, డాటా నమోదు ప్రక్రియ జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. డాటా నమోదు నాణ్యత తో చేయాలని, సంబంధిత ఎన్యుమరేటర్లను డాటా నమోదులో భాగస్వామ్యం చేయసలని ఆయన అన్నారు. నెలాఖరుకు ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మండలంలో విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సరఫరా, ఇతర సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి సరఫరా శుద్ధీకరణ, నీటి ట్యాంకులకు మెష్ షెడ్యూల్ ప్రకారం తనిఖీలు చేయాలన్నారు. పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన చేయాలని, పరిశుభ్రత, సౌకర్యాల పరిశీలన చేయాలని కలెక్టర్ అన్నారు. అధికారులు పిల్లలతో కలిసి భోజనం చేయాలని అన్నారు. స్టోర్స్ లో సరుకుల భద్రత, నాణ్యత పై తనిఖీలు చేయాలన్నారు. చలికాలం వంట చేసేప్పుడు జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని, తాజా కూరగాయలు, తాజా భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. టాయిలెట్స్ ఎన్ని ఉన్నాయి, సరిపోను ఉన్నది, వాటి పరిస్థితి తనిఖీ చేయాలన్నారు. సమాచారం లేకుండా గైర్హాజరు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. మిడ్ డే మీల్స్, హాస్టళ్ల కు సరఫరా బియ్యం నాణ్యత తనిఖీ చేయాలని, నాణ్యతా లోపాలు ఉంటే తిరస్కరించేలా సంబంధిత అధికారులకు అవగాహన చేయాలన్నారు. కోడిగ్రుడ్ల సైజు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, నాణ్యతాపరంగా లేని గ్రుడ్లను తిరస్కరించాలని ఆయన తెలిపారు. మండలంలో పశు సంపద, వ్యాక్సినేషన్, చికిత్స ల విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాల దిగుబడి పెరిగేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో గ్రౌండ్ చేసిన యూనిట్లు, వాటి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. రైతు రుణమాఫీ, రైతు భీమా, ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల స్థాయి అధికారులు సమన్వయ సమావేశం ఏర్పాటుచేసుకోవాలని ఆయన అన్నారు. ఒక శాఖల కాకుండా ఒక టీమ్ ల పనిచేయాలని, బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రమౌళి, ఇంచార్జ్ తహసీల్దార్ వనజ, వివిధ శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రికి అంబులెన్స్ అందించడం ప్రశంసనీయం

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం బ్యూరో నవంబర్ 25(వాయిస్ టుడే): సామాజిక బాధ్యతతో ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు అంబులెన్స్ అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, యూనియన్ బ్యాంక్ వారు చాలా మంచి కార్యక్రమం చేపట్టారని కలెక్టర్ అభినందించారు. బ్యాంకుల పట్ల ప్రజలకు ఉన్న వివిధ రకాల భయాలను తొలగించే దిశగా ప్రజల సంక్షేమం కోసం తాము ఉన్నామని చెబుతూ పబ్లిక్ బ్యాంకులు సామాజిక బాధ్యతతో నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. బ్యాంకర్ల సహకారంతోనే ప్రభుత్వం రూపొందించే వివిధ పాలసీలు, కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అద్భుతంగా పని చేస్తుందని, వివిధ రకాల వైద్య సేవలు రోగులకు మరింత మెరుగ్గా అందించేందుకు నర్సులు, వైద్యులు బాగా శ్రమ పడుతున్నారని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి అధికంగా రోగులు వచ్చినప్పటికీ వెనకకు పంపకుండా మంచి సేవలు అందిస్తున్న సిబ్బందికి ప్రత్యేకంగా కలెక్టర్ అభినందించారు. జిల్లా లోని మారుమూల ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలకు మెరుగైన సేవలు అందించేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో (%జూ=%) భాగంగా ప్రభుత్వ వైద్య ఆసుపత్రికి ఒక అంబులెన్స్ ను విరాళంగా అందించడం ద్వారా సామాజిక భాధ్యతను నిరూపించారని కలెక్టర్ అన్నారు. ప్రజల అత్యవసర వైద్య సేవల కొరకు అంబులెన్సు కోరగా, యూనియన్ బ్యాంక్ వారు త్వరితగతిన స్పందించి అంబులెన్సును అందుబాటులోకి తేవడం చాలా సంతోషకరం అని తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ వారు చెప్పట్టిన వివిధ సమాజ సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ ప్రజాసేవలో బ్యాంక్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని ప్రత్యేకంగా అభినందించారు. యూనియన్ బ్యాంక్ ఖమ్మం రీజినల్ హెడ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ హన్మంత రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలను అందించడంలో అంబులెన్సు కీలక పాత్ర పోషిస్తుంది అని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అంబులెన్సుని స్వయంగా నడిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ రావు, ప్రభుత్వ హాస్పిటల్ సూపెరింటెండెంట్ కిరణ్ కుమార్, బ్యాంక్ ఏజీఎమ్ సర్వేశ్, ఏజీఎమ్ సుధాకర్ రావు, డాక్టర్లు, నర్సులు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మసమాజ్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా




వాయిస్ టుడే నవంబర్ 25( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా ప్రజలకి విద్యా, వైద్యము, ఉపాధి, భూమి, ఇల్లు కావాలని కోరుతూ ధర్మసమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహరాజ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కోటి మంది ప్రజలకు విద్యా వైద్యం ఉపాధి ఇల్లు భూమి ఈ ఐదు సమస్యలు ప్రధానంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు 5 ఐదు డిమాండ్లను ఉంచుతున్నట్లు తెలిపారు.

1) ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలి.

2) ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం ప్రతి గ్రామంలో ఆధునిక ఆసుపత్రిని నిర్మించాలి.

3) ప్రజలందరికీ ఉపాధిని కల్పించాలి.

4)అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం ఉన్న ఎకరం భూమిని ఇవ్వాలి.

5) అర్హులైన వారందరికీ 200 వందల గజాలు నాలుగు గదులు ఇల్లు నిర్మించాలి.

ఐదు పథకాలకు మహాత్మ పూలే, అంబేద్కర్, సాహు మహారాజ్, కాన్షీరామ్ మహనీయుల పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసినప్పుడు మాత్రమే పేద ప్రజల జీవితాల్లో మార్పు ఉంటుంది అని ఆ దిశ గా ప్రభుత్వం పని చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రవిబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షులు చందు, నాయకులు వేముల ప్రసన్న, డిబి రాజు, జుర్రు సుధాకర్ యాదవ్ వద్దిరాల సతీష్, మహంకాళి సురేష్, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

### చేనేత సంక్షేమ బోర్డుకు 1000 కోట్ల రూపాయల కేటాయించాలి..

### చేనేత కార్మికులను, సొసైటీలను విస్మరించిన మోడీ ప్రభుత్వం తీరుపై పోరాడాలి..

### తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్




వాయిస్ టుడే నవంబర్ 25( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా చేర్యాల మానవ సమాజ మనుగడలో ప్రజల ప్రతిష్టలను కాపాడేది చేనేత వస్త్ర పరిశ్రమ అని దీన్ని గత పది సంవత్సరాల కాలంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా చేనేత పరిశ్రమను, చేనేత సహకార సంఘాలను మనుగడ లేకుండా కార్పొరేటీ కరణ పేరుతో మొత్తం చేనేత వస్త్ర పరిశ్రమను భ్రష్టు పట్టించిందన్నారు. నేడు నేతన్నలు పని లేక ప్రభుత్వం ఆదుకోని పరిస్థితుల్లో దుర్భర జీవితాలను గడుపుతూ ఆకలి చావులకు బలి అవుతూ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి తెలంగాణలో దాపురించిందని దీన్ని ఎదిరించడం కోసం చేనేత కార్మికులంతా సంఘటితమై పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ పిలుపునిచ్చారు. చేనేత కార్మికుల స్థితిగతులను పడుతున్న ఇబ్బందులను అధ్యయనం చేయడం కోసం సోమవారం రోజున సిద్దిపేట జిల్లా చేర్యాల చేనేత సహకార సంఘం కార్మికులను కలిసి మాట్లాడడం జరిగింది. చేర్యాల చేనేత సహకార సంఘంలో పనిచేస్తున్న నేత కార్మికులతో సమస్యలను అడిగి తెలుసుకుని. ఈ సందర్భంగా వనం శాంతి కుమార్ మాట్లాడుతూ నేడు అభివృద్ధి చెందాల్సిన చేనేత పరిశ్రమను కావాలని పని కట్టుకొని కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా అనేక పథకాలను నిర్వీర్యం చేస్తూ చేనేత పరిశ్రమను కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర పన్నుతున్నదని ఇందులో భాగంగా నేడు చేనేత కార్మిక సహకార సంఘాలు పూర్తిగా దివాలా అయిపోయాయని మగ్గాల పై వస్త్రాలను నేస్తున్న చేనేత కార్మికులకు నూలు అందించే విషయంలో జాప్యం జరుగుతుందని పొద్దంతా పనిచేసిన కూలి గిట్టుబాటు కావడం లేదని గత అనేక సంవత్సరాల క్రితం నుండి ఉన్న కూలి ఏమాత్రం పెంచక పోవడంతో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా పెంచాలని, అతి తక్కువ కూలి రేటుకు 36 చొప్పున ఇవ్వడంతో తమ కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని చేతినిండా పని దొరకకపోవడం కూలి గిట్టుబాటు కాకపోవడం వల్ల ఈ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కాకపోవడం వల్ల ఈ నేత పనికి నేటి యువ తరం దూరంగా ఉండడం వల్ల ప్రభుత్వాల ప్రోత్సాహకం ఏమాత్రం అందకపోవడం వల్ల చేనేత పరిశ్రమ మూతపడే ప్రమాదం ఉన్నా దని సాంప్రదాయంగా వస్తున్న చేనేత పరిశ్రమను కాపాడుకోవాల్సిన బాధ్యత చేనేత సహకార సంఘాలకు చేయూతనివ్వాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నదని కేంద్ర ప్రభుత్వం ఈ పరిశ్రమను దివాలా తీయించాలనే సంకల్పంతో ములిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా చేనేత వస్త్రాలపై,నులుపై జిఎస్టిని విధించడం నేత కార్మికుల సంక్షేమ బోర్డుకు నిధులు కేటాయించకపోవడం గత ప్రభుత్వాలు తెచ్చిన ప్రభుత్వ పథకాలను నిర్వీర్యం చేయడం జరుగుతుందని వెంటనే చేనేత పరిశ్రమ కార్మికుల ఉపాధి సంక్షేమ అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలని, సంక్షేమ బోర్డుకు 1000 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని ప్రతి చేనేత కార్మికునికి ఐదు లక్షల రూపాయలు పెట్టుబడి సహాయం అందించాలని, త్రిఫ్ట్ పండు పథకాన్ని తిరిగి కొనసాగించాలని, నూలు, రంగుల సబ్సిడీ పథకం నగదు బదిలీ కొనసాగించాలని, ఇల్లు లేని చేనేత కార్మికులకు హౌస్ కం వర్క్ షెడ్ పథకాన్ని పునరుద్ధరించాలని, ఆరోగ్య భీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని, చేనేత రుణాలు మాఫీ చేయాలని, చేనేత సహకార సంఘాలలో నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేసి నిధులను విడుదల చేయాలని, చేనేత సహకార సంఘాలకు టెస్కోకు ఎన్నికలు నిర్వహించాలని ఈ సమస్యల పరిష్కారానికి చేనేత కార్మికులు ఏకమై పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు బడుగు శంకరయ్య , రాష్ట్ర కార్యదర్శి ముష్యం నరహరి, వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో, పాము బాల నర్సయ్య , వెంకటేశం, చక్రపాణి, రామచంద్రం, యాదగిరి, గంధాల బాలు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు .

# భద్రాద్రిని ధనిక జిల్లాగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం

## జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు

## కొత్తగూడెంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి తుమ్మల



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 25: రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అభివృద్ధి పరంగా ఆదర్శంగా నిలపడమే కాకుండా ధనిక జిల్లాగా తీర్చిదిద్దడమే మా అందరి లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం కొత్తగూడెంలో పర్యటనలో భాగంగా మొదట నందతండా నుంచి వికలాంగుల కాలనీ వరకు నిర్మాణం చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు ఆయన కొత్తగూడెం, భద్రాచలం ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకటరావులతో కలిసి ప్రారంభించారు. అనంతరం రూ. 1.50 కోట్లతో కొత్తగూడెంలో నిర్మాణం చేసిన గ్రంథాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. అక్కడ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. గ్రంథాలయాల్లో ప్రధానంగా సమకాలిక అంశాలకు సంబంధించిన పుస్తకాలతో పాటు గత చరిత్ర తెలిపేలా పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను అందుబాటులో ఉంచడం వల్ల విద్యార్థులు, అభ్యర్థులకు ప్రయోజనం చేకూరుతుందని ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 600 గ్రంథాలయాలను పునరుద్ధరించాలని వాటిలో అవసరమైన పుస్తకాలతో పాటు ఫర్నిచర్, మౌలిక వసతులను సమకూర్చాల్సిన అవసరం ఉందన్నారు.అన్ని వనరులకు నిలయంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూనే, వైద్యం, రహదారుల ఏర్పాటు వంటి పనులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ఏజెన్సీ జిల్లా అయినందున ప్రత్యేక దృష్టితో గతంలో రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకుల పాఠశాలల ఏర్పాటు కోసం తన వంతు కృషి చేశానని తెలిపారు. గతంలో భద్రాద్రికి అమరావతి నుంచి భద్రాచలం మీదుగా జగదల్‌పూర్ వరకు జాతీయ రహదారిని ఏర్పాటు చేశామని, మరో జాతీయ రహదారిని కొత్తగూడెం నుంచి ఇల్లందు మీదుగా హైదరాబాద్‌కు త్వరలోనే అందుబాటులోకి తెనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వే లైన్ ఏర్పాటు కోసం కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకెళ్లి ఒత్తిడి తీసుకొస్తున్నామని అది కార్యరూపం దాల్చుతే దక్షిణ అయోధ్య భద్రాచలం నుంచి ఉత్తర భారతదేశానికి అనుసంధానం ఏర్పడే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మామునూరు, ఆదిలాబాద్, కొత్తగూడెంలలో ఎయిర్ పోర్ట్‌ల ఆలోచన చేస్తుందని దీనికి సంబంధించి కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపడితే సింగరేణి, బీటీపీఎస్, నవభారత్, ఐటీసీ,హెవీవాటర్ ప్లాంట్ వంటి పరిశ్రమలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో ఎక్కువ ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. దీని విషయంలో స్థల పరిశీలన సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. అదేవిధంగా పోలవరం పూర్తయితే నావిగేషన్ విభాగంలోనూ ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, గోదావరిని నౌకాయానికి ఉపయోగించు కున్నట్లయితే అతి తక్కువ ధరలకే ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు విషయంలో కొంత గ్యాప్ ఏర్పడిందని, రోడ్లు భవనాలశాఖ మంత్రితో మాట్లాడుతానని చెప్పారు. కొత్తగూడెం రింగురోడ్డు కోసం రూ.400 కోట్ల మంజూరు చేపించామని దానికి కూడా డిపిఆర్ పూర్తి చేసి టెండర్లకు వెళ్లాలని ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. రైతులు ఇతర పంటలు వేయడం ద్వారా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వాటి నుంచి బయట పడాలంటే తప్పకుండా ఆయిల్ ఫామ్ పంటను ఎంచుకోవాలని సూచించినట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే జిల్లాలో ఎక్కువ ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తున్నారని ఈ పంటను సాగు చేస్తున్న రైతులు సుఖసంతోషాలతో ఉన్నారని చెప్పారు. కొత్తగూడెంలో ఆయిల్ ఫామ్ రైతుల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఫర్ ఆయిల్ ఫామ్ ఇనిస్ట్యూషన్ కొత్తగూడెం గరిమెళ్లపాడులో ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పాల్వంచకు సైతం మరొక బైపాస్ రోడ్డును మంజూరు చేశామని, దానికి కూడా త్వరలో టెండర్లు పిలిచి పనులు చేపడతామన్నారు. కొత్తగూడెంను తప్పకుండా కార్పొరేషన్‌గా ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కార్యాలయంలో దీనిపై మాట్లాడామని దానిపై సుముఖంగా వ్యక్తం చేసినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగంలో నిలపాలన్నదే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్ రియాజ్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు: కలెక్టరు పి. ప్రశాంతి

రాజమహేంద్రవరం, నవంబర్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి) తూర్పు గోదావరి జిల్లా లో విద్యార్థులు ఫీజు చెల్లించలేదనే కారణంతో తరగతుల నుంచి పంపడం, హాల్ టికెట్లు ఇవ్వక పోవడం పరీక్షలు లేదా ప్రాక్టికల్ ఎగ్జామ్స్ రాయనివ్వకుండా చేస్తే సంబంధింత కళాశాలులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టరు పి. ప్రశాంతి సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. జిల్లాలోని కళాశాలల ప్రిన్సిపాల్స్ కు షెడ్యూల్డు కులాలు, తెగలు, వెనుబడిన తరగతుల, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల, మైనార్టీ తరగతులకు చెందిన ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ ఆపై చదువుతున్న విద్యార్థులకు సంబంధించి 2024-25 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వం కొన్ని మార్గ దర్శకాలను విడుదల చేసిందన్నారు. వీటి ప్రకారం జిల్లాలోని ప్రైవేటు కళాశాలల యాజమాన్యం ప్రభుత్వం నుంచి ఉపకార వేతనంకు అర్హత గల విద్యార్థులను ఫీజు చెల్లించలేదనే కారణంతో తరగతుల నుంచి పంపడం హాల్ టికెట్లు ఇవ్వకపోవడం, ఎగ్జామ్స్, ప్రాక్టికల్ ఎగ్జామ్ రాయనివ్వకుండా చేయడం లాంటి చర్యలు చేయవద్దని, అలా చేస్తే సంబంధిత కళాశాలపై చర్యలు తీసుకుంటామని కలెక్టరు ఆ ప్రకటనలో తెలిపారు.

## డిసెంబర్ 8వ తేదీన ఐలాజ్ రాష్ట్ర మహాసభ

### అన్నవరంలో జరిగే రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

### ఐలాజ్ కన్వీనర్ బుగత శివ




కాకినాడ, నవంబర్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి) ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్,(ఐలాజ్)మొదటి రాష్ట్ర మహాసభ డిసెంబర్ 8 తేదీన కాకినాడ జిల్లా అన్నవరం,శ్రీ శేషాద్రి సదన్ జరుగుతుందని ఈ సభను జయప్రదం చేయాలని ఐలాజ్ కన్వీనర్ బుగత శివ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల ప్రయోజనాలు కాపాడడంలోనూ, ప్రజల హక్కులను కాపాడడం లోనూ ఐలాజ్ ముందుంటుంది అని అన్నారు. కోర్టులలో ప్రాక్టీసు చేస్తున్న న్యాయవాదులకు సౌకర్యాలు-ప్రయోజనాలు కల్పించాలని, న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురావాలని, న్యాయవిద్య చదువుతున్న విద్యార్థులకి కనీస వసతులు కల్పించాలని, మానవ హక్కుల కోసం- పౌర హక్కుల కోసం పోరాడే న్యాయవాదులపై ప్రభుత్వాలు నిరంకుశ నల్ల చట్టాలు ప్రయోగించడాన్ని ఆపాలని, న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఐలాజ్ పిలుపునిస్తోంది అని పేర్కొన్నారు.

60 సంవత్సరాలు పైబడిన న్యాయవాదులకు ప్రతీనెలా పెన్షన్ ఇవ్వాలని, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇవ్వాలని, మహిళా న్యాయవాదులకు సరైన సదుపాయాలు కల్పించాలని, వారిపట్ల వివక్ష చూపకూడదని,బార్ కౌన్సిల్- బార్ అసోసియేషన్లలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం వుండాలని ఐలాజ్ ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే ఐలాజ్ తన మొదటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభ ను కాకినాడ జిల్లా అన్నవరం, శ్రీ శేషాద్రి సదన్ లో డిసెంబర్ 8 వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభకు ముఖ్య అతిథిగా ఐలాజ్ జాతీయ ప్రధాన కార్యదర్శి క్లిఫ్టన్ డి.రోజారియో హాజరవుతున్నట్లు తెలిపారు. న్యాయవాదుల ప్రయోజనాలను కాపాడడంలో అలుపెరుగని పోరాటం చేస్తున్న ఐలాజ్ రాష్ట్ర మహాసభలో న్యాయవాదులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు సోమవారం కాకినాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేసి మహాసభ విజయవంతానికి పిలుపు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్తింటి విశ్వేశ్వరరావు, కార్యదర్శి చెక్క శ్రీనివాస్ , జాయింట్ సెక్రటరీ శంకర్ శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు బచ్చు రాజేష్, సయ్యద్ సాలార్,జె. వెంకటేశ్వర్లు, పి. కమల, రాగాలఉమామహేశ్వరరావు ,ఎన్. వీరభద్రరావు,ఐలాజ్ కన్వీనర్ బుగత శివ, సభ్యులు జోగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ప్రశాంతి..

### ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 144 అర్జీల స్వీకరణ..

### డిసెంబర్ 4,5 తేదీల్లో జరిగే కలెక్టర్ల కాన్ఫరెన్స్..

### 100 రోజులు ప్రగతి నివేదికలు అందించాలి



రాజమహేంద్రవరం, నవంబర్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి): "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ( పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నిర్నీత కాల వ్యవధిలోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డిఆర్వో టి. సీతారామమూర్తిలతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను గడువులోగా వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని, ఆన్లైన్లో ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై డిఆర్ఓ ప్రతిరోజు మానిటర్ చేయాలన్నారు.డిసెంబర్ 4,5 తేదీల్లో కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఉంటుందని అందుకు సంబంధించి మొదటి 100 రోజులు లక్ష్యాల ప్రగతి, రెండొవ 100 రోజుల శాఖల వారీ చేపట్టి పూర్తి చేసిన ప్రగతి నివేదికలు అందచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.డిసెంబర్ 5 వ తేదీన నిర్వహించనున్న తూర్పు, పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సంబంధించి మండల వారిగా పోలింగ్ లో పాల్గొనే టీచర్ల జాబితాను ముందుగానే సిద్ధం చెయ్యాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు నుంచి144 అర్జీలను స్వీకరించామన్నారు. ఇందులో ఆన్ లైన్ ద్వారా143 ఆఫ్ లైన్ ద్వారా ఒక్క అర్జీ వచ్చినట్టు కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు,డిఆర్ఓ టి. సీతారామమూర్తి, సిపి ఓ ఎల్. అప్పలకొండ, జిల్లా సహకార అధికారి శ్రీరాములు నాయుడు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు,జిల్లా పశు సంవర్ధక శాఖధికారి శ్రీనివాసరావు, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి ఏ. దుర్గేష్, జిల్లా హార్టికల్చర్ అధికారి బి . సుజాత కుమారి, డిఆర్డిఏ పిడి ఎన్వివిఎస్ మూర్తి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి ఎస్ బి వి రెడ్డి, డి ఎల్ డి ఓ వీణా దేవి, డీఎస్ఓ కె వి ఎస్ ఎన్ ప్రసాద్, జిల్లా పరిశ్రమల అధికారి జి. రవిశంకర్, డి ఎమ్ సీ ఎస్ టి. రాధిక, ఇంఛార్జి జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఎమ్. నాగలత, పరిశ్రమల సహాయ సంచాలకులు ప్రదీప్ కుమార్, డి ఎంహెచ్ఓ డా. కె. వెంకటేశ్వరరావు, డిసిహెచ్ ఓ డా. పద్మశ్రీ, డిఇ ఓ కె. వాసుదేవరావు, జిల్లా గిరిజన ఎస్ఎసంక్షేమ అధికారి కేవన్ జ్యోతి ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.




## అంగన్ వాడి సెంటర్ గండికుంటలో ఘనంగా ఈ.సీ.సీ.ఈ దినోత్సవం

వాయిస్ టుడే నవంబర్ 25 ( సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి) అంగన్ వాడి సెంటర్ గండికుంట అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడి టీచర్ గొట్టం జ్యోతి అధ్వర్యంలో ఈ.సీ.సీ.ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీ.ఆర్.పి సత్యలక్ష్మీ,ప్రధానోపాధ్యాయులు టీ.శ్రీనివాస్ , ఏ.ఎన్.ఎం పడాల రజిత,ఆశా వర్కర్ రాణీ,ఆయా చెన్నమల్లు బాలాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## అర్జీదారుల సమస్యలు చట్ట పరిధిలో వెంటనే పరిష్కరించాలి

### జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్..

### పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమంలో 29 అర్జీలు..

రాజమండ్రి, నవంబర్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వారి కష్టాలను ఎస్పి స్వయంగా అడిగి తెలుసుకున్నారు.వెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు.ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమానికి 29 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్, కొట్లాట, దొంగతనం మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి (లా అండ్ ఆర్డర్) అల్లూరి వెంకట సుబ్బరాజు, అడిషనల్ ఎస్పీ(ఎడ్మిన్) ఎన్. బి. ఎం. మురళీకృష్ణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ మద్ది క్షేత్రంలో వైభవంగా లక్ష తమలపాకుల పూజ

జంగారెడ్డిగూడెం, నవంబర్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి) : జంగారెడ్డిగూడెం మండలం, గురవాయిగూడెం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు తొర్రలో స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో కార్తీకమాస మహోత్సవాలలో భాగంగా సోమవారం "శ్రీస్వామివారికి లక్ష తమలపాకుల పూజ" అత్యంత వైభవంగా నిర్వహించారు.ఉదయం ఆలయ అర్చకులు ప్రాతః కాలార్చన, తోమాలసేవ అనంతరం "శ్రీస్వామివారికి లక్ష తమలపాకుల పూజ" నిర్వహించారు. ఈ పూజలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సిబ్బంది భక్తులకు ప్రసాదాలు అందజేశారు. స్వామివారి నిత్యాన్నదాన సత్రంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారనిదేవస్థానంకార్యనిర్వహణాధికారిణి, సహాయ కమిషనరు ఆర్వీ. చందన తెలిపారు.



## ఇరువురు కార్ల దొంగలు అరెస్ట్.. ఆరు కార్లు స్వాధీనం..

ఏలూరు, నవంబర్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి) చెడు వ్యసనాలకు బానిసలై కార్లు అద్దెకు తీసుకుని వాటిని తాకట్టు పెట్టి జల్సాలు చేస్తున్న ఇరువురు వ్యక్తులను ఏలూరు పోలీసులు అరెస్టు చేశారు. ఏలూరు కు చెందిన ముంగర అభిషేక్, యల్లపు భాను చందర్ అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఆరు కారులను స్వాధీనం చేసుకున్నారు. తమ దగ్గర కార్డులు అద్దెకి తీసుకుని కనిపించకుండా తిరుగుతున్న ఇరువురిపై ఈ నెల మూడో తేదీన ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో వెంకట ప్రసాద్, అలాగే హరీష్ అనే వ్యక్తులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. తాకట్టు పెట్టుకున్న కార్లకు ఒరిజినల్ రికార్డులు, అలాగే యజమానుల అంగీకారం లేకుండా తాకట్టు పెట్టుకున్న వ్యక్తులపై కూడా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.
ఏలూరు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలతో ఏలూరు డి.ఎస్.పి, ఏలూరు 3 టౌన్ సీఐ పర్యవేక్షణ లో ఏలూరు త్రి టౌన్ ఎస్సై కె. ప్రసాద్ కేసు దర్యాప్తు చేశారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం, 26 నవంబరు 2024



## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 43 ఫిర్యాదులు

అనకాపల్లి, నవంబర్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే కరించాలని సంబంధిత పోలీసు అధికారుల కు జిల్లా అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు లు ఆదేశించారు.అనకాపల్లి జిల్లా పోలీసు కార్యలయం లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 43 ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు ఎస్పీలు నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.

## తోటమళ్ళ బాలమ్మ జ్ఞాపకార్థం సిమెంట్ బల్లల వితరణ !




భద్రాచలం, నవంబర్ 25 (వాయిస్ టుడే): మదర్ థెరిస్సా విద్యాసంస్థల అధినేత తోటమల్ల బిక్షం సతీమణి తోటమల్ల బాలమ్మ జ్ఞాపకార్థం సోమవారం వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు సిమెంట్ బల్లలను అందజేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఏవో గన్యా నాయక్ , తహశీల్దార్ కార్యాలయం లో తూమాటి శ్రీనివాస్ లకు చేతన మీసేవ నిర్వాహకులు రంజిత్ నాయక్ ఈ బల్లలను అందజేశారు. స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ , ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, రామాలయం, ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని పల్లెపకృతి వనం లో ప్రజల సౌకర్యార్థం బల్లలు ఏర్పాటు చేసినట్లు రంజిత్ తెలిపారు . ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే దరఖాస్తుదారులు, పార్క్ కు వచ్చే వాకర్స్, ఏరియా హాస్పిటల్ కు వచ్చే రోగుల సౌకర్యార్థం మదర్ థెరిస్సా విద్యాసంస్థల చైర్మన్ తోటమల్ల బిక్షం సతీమణి తోటమల్ల బాలమ్మ జ్ఞాపకార్థం సిమెంట్ బల్లలను వితరణ చేసినట్లు రంజిత్ ఒక ప్రకటనలో తెలిపారు.



## బుచ్చయ్యపల్లి రహదారి భూమి సర్వే.. హద్దుల నిర్ధారణ

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి నవంబర్ 25 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం బుచ్చయ్య పల్లి గ్రామపంచాయతీ నుండి మందమర్రి వెళ్లే రహదారి వెంట నెలకొన్న భూ సమస్యపై బెల్లంపల్లి తహసిల్దార్ జోష్ణ, అధికారులు సోమవారం విచారణ చేపట్టారు. బుచ్చయ్యపల్లి గ్రామం నుంచి మందమరి వెళ్లే రహదారి 2. 8కిలోమీటర్ల మేర దారి ఉండగా దారి ఇరువైపులా 6 మీటర్ల చొప్పున 12 మీటర్ల స్థలం ఉంది. అట్టి స్థలాన్ని రహదారి ఏర్పాటు నిమిత్తం దారిని ఆనుకొని ఉన్న పంట పొలాల రైతులు మద్దతు తెలుపగా, అదే దారిలో భూమి కలిగి ఉన్న మరొక రైతు మాత్రం అట్టి అసైన్డ్ భూమిని కబ్జా చేసి టేకు చెట్లు నాటారు. దీంతో 200 మీటర్ల మేర రహదారి వేయకుండానే అధికారులు నిలిపివేశారు. అట్టి భూమిని కబ్జా చేసి రైతు టేకు చెట్లు నాటడం జరిగిందని అందులో గతంలో 25 టేకు చెట్లు తొలగించగా అతడు జరిమానా సైతం చెల్లించినట్లు పలువురు గ్రామస్థులు పేర్కొన్నారు. కాగా సోమవారం తాసిల్దార్ జోష్ణ ఏఈలు మహేందర్ విష్ణులు గ్రామానికి వెళ్లి డిఈ ఇచ్చిన మ్యాప్ మేరకు సర్వే నిర్వహించి రహదారికి ఇరువైపులా 6 మీటర్ల చొప్పున హద్దులు నిర్ణయించారు. రహదారి ని కబ్జా చేసి ఏర్పాటు చేసిన చెట్లు తొలగించాలని రైతుకు అధికారులు సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రహదారి ఏర్పాటు అనేది తమ 60 ఏళ్ల కల అని, రహదారి ఏర్పాటు చేయడం వల్ల బుచ్చయ్యపల్లి, పెద్దదుబ్బ, ఆకనపల్లి, లింగాపూర్, పాత బెల్లంపల్లి గ్రామంలోని పాలు,పెరుగు, కూరగాయల తదితర వ్యాపారం చేసే రైతులు త్వరగా మందమర్రి మార్కెట్ చేరుకొని విక్రయాలు జరిపే అవకాశం ఉన్నందున తమ విజ్ఞప్తి మేరకు సహకరించి వెంటనే సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్, తాసిల్దార్ జోష్ణ మిగతా అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా గతంలో ఇట్టి భూమి విషయంలో అక్రమంగా కేసుల పాలైన వ్యక్తులపై నమోదైన కేసులను కొట్టివేయాలని వారు కోరారు.

## కాకినాడ పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో 59 ఫిర్యాదులు



కాకినాడ, నవంబర్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి): కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి సోమవారం అదనపు ఎస్పీ ఎం జె బి భాస్కరరావు ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి 59 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను అదనపు ఎస్పీ కి స్వయంగా తెలుపుకున్నారు. సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో అర్జీదారుల సమస్యలు పరిష్కరించవలసిందిగా ఏ ఎస్ పి ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో న్యాయం చేస్తామని ఈ సందర్భంగా ఏఎస్పీ పేర్కొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 25: విద్యార్థులకు నాణ్యమైన మరియు పరిశుభ్రమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. అన్నారు. సోమవారం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ,ట్రైబల్ మరియు మధ్యాహ్న భోజన పథకం అమలు లో ఉన్న పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,ట్రైబల్ వెల్ఫేర్ డిడి మణమ్మ తో కలిసి జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు , తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు మరియు సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని హాస్టల్స్ ను జిల్లా మరియు మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని హాస్టల్స్ ను నిరంతరం పర్యవేక్షించాలి అన్నారు. అధికారులందరూ తమ పరిధిలోని హాస్టల్స్ ను వ్యక్తిగతంగా వెళ్లి పరిశీలించి, హాస్టల్స్ లో నెలకొన్న పరిస్థితులు ఉన్న సమస్యలపై ఫోటో లతో కూడిన నివేదిక అందించాలన్నారు. హాస్టల్స్ కు సరఫరా అయ్యే బియ్యం నాణ్యతను ఎప్పటి కి అప్పుడు పరీక్షించి రిజిస్టర్లలో సంతకం చేయాలన్నారు. హాస్టల్స్ కు సరఫరా అయ్యే బియ్యం నాణ్యత ప్రమాణాలు పాటించాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. హాస్టల్స్ లోని స్టోర్ రూమ్ లలో పరిశుభ్రత పాటించాలన్నారు. హాస్టల్స్ లోని వంట గదులలో పరిశుభ్రత పాటించాలన్నారు. హాస్టల్స్ సరఫరా బియ్యం శుభ్రం చేసిన తర్వాత స్టోర్ రూమ్ లో భద్రపరచాలన్నారు. ముందుగా వచ్చిన బియ్యాన్ని వంటకు ఉపయోగించాలని ఆయన అన్నారు. పాఠశాలలో ఉత్సాహవంతులైన విద్యార్థిని విద్యార్థులలో ఒకరిని లీడర్ గా నియమించి పరిశుభ్రత పాటించే విధంగా చూడాలన్నారు. విద్యార్థులు తామే తమ ప్లేట్లను శుభ్రం పరచుకోకుండా, హాస్టల్స్ లో వర్కర్లు శుభ్రం చేసి ప్లేట్లను భద్రపరిచేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్స్ మరియు పాఠశాలల్లో పరిశుభ్రమైన మరియు నాణ్యమైన ఆహారం అందించే బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్ లు మరియు హాస్టల్ వార్డునులదే అని ఆయన అన్నారు. విద్యార్థులకు అందించే ఆహారంలో ఎటువంటి పొరపాట్లు జరిగిన కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ముందుగా అన్ని హాస్టల్స్ ను అధికారులు సందర్శించి సోలార్ వాటర్ హీటర్లు ఎన్ని ఉన్నాయి ఎన్ని పనిచేస్తున్నాయి లేదా కొత్తగా ఎన్ని కావాలి అనే పూర్తి వివరాలను నివేదికలు అందించాలని ఆదేశించారు. అదేవిధంగా గర్ల్స్ హాస్టల్ లో మరుగుదొడ్ల సదుపాయాల గురించి నివేదికల అందించాలన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన మరియు ఆరోగ్యవంతమైన ఆహారం అందించాలని, దానికి గాను కావలసిన పరికరాలు లేదా వస్తువులు, నెలకొన్న సమస్యలు నివేదికలు అందజేయడం ద్వారా వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ అధికారులకు తెలిపారు.

నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని చేపట్టాల్సిన పనుల గురించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ఎనర్జి ఎస్, ఎం సి సి మరియు డిసిసి పనుల ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు ప్రజాప్రతినిధులు మరియు అధికారుల సమక్షంలో నిర్వహించాలన్నారు. రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉదయం 11 గంటలకు అధికారులందరూ ప్రతిజ్ఞ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమృత్ సరోవర్ క్రింద కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని, దానికి అనుగుణంగా కంప్యూటర్ ఆపరేటర్లను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రజా ప్రతినిధులు, మాజీప్రజా ప్రతినిధులు అందరి గృహ సర్వే పూర్తి అయినది లేనిది సరిచూసుకోవాలని తాసిల్దారులను ఆదేశించారు. ఏ ఒక్క గృహం వదలకుండా 100% సర్వే పూర్తి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



## ప్రజల సమస్యలపై ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి వాయిస్ టుడే నవంబర్ 25 : సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ రోజు ప్రజావాణిలో 70 అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఆయా దరఖాస్తుల పై ఆయా శాఖాధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి సర్వే పనులు పూర్తిచేయాలని, పూర్తిచేసిన డేటా ను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ఎలాంటి తప్పులు జరుగకుండా ఎన్యుమరెటరు సేకరించిన సమాచారాన్ని ఆన్లైన్ లో పొందుపరచాలని కలెక్టర్ తెలిపారు.మధ్యాహ్న భోజన పథకం, వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న ఫలహారం, భోజనం, సౌకర్యాలను అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులను ప్రతీ ఒక వసతి గృహానికి ఇన్చార్జి నియమించడం జరిగిందని తెలిపారు. ఆయా అధికారులు వారికి కేటాయించిన వసతి గృహానికి వెళ్లి విద్యార్థులకు అందిస్తున్న వాటిని పరిశీలించాలని తెలిపారు. వారి పర్యటనకు సంబంధించిన వివరాలు, ఫోటోలు గ్రూప్ లో పోస్ట్ చేయాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, జడ్పీ సీఈవో చందర్ నాయక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సకాలంలో రక్తాన్ని అందజేసిన డాక్టర్ ఆర్తి

### మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ఆదర్శం



కామారెడ్డి వాయిస్ టుడే నవంబర్ 25: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో లక్ష్మీ (65) వృద్ధురాలికి ఆపరేషన్ నిమిత్తమై ఒనెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ ఆర్తి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి 9వ సారి ఓ నెగటివ్ రక్తాన్ని సకాలంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలిచిన డాక్టర్ ఆర్తి కి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని,రక్తదానం చేయడం వలన గుండె సంబంధిత, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని అన్నారు.

## నేడు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు



వేములపల్లి (వాయిస్ టుడే )నవంబర్ 25 మిర్యాలగూడ రూరల్: నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములపల్లి ఆదర్శ పాఠశాలలో రాజ్యాంగం పైన జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవగాహన కల్పించనున్నట్లు ప్రిన్సిపల్ దీన సుజాత తెలిపారు. ఈ సందర్భంగా దీన సుజాత మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాల తో పాటు రాజ్యాంగం పైన సంపూర్ణ అవగాహన ఉన్నట్లయితే సమాజం పట్ల బాధ్యత పెరుగుతుందని ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలని అన్నారు కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా వేములపల్లి ఎస్సై దేగల వెంకటేశ్వర్లు భారత్ బచావో జిల్లా అధ్యక్షురాలు ఉదయ, కస్తూరి ప్రభాకర్, జన విజ్ఞాన వేదిక నాయకులు జె కొండల్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, అరుంధతి ఫౌండేషన్ చైర్మన్ అమరారపు తిరుమలేష్ తెలంగాణ సాంస్కృతిక కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు రామ కమలహాసన్ పాల్గొననున్నట్లు ప్రిన్సిపాల్ దీన సుజాత తెలిపారు.

## తిరుపతి దేవస్థానంలో కుటుంబ సభ్యులతో కలిసి దర్శనం చేసుకున్న మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి వాయిస్ టుడే నవంబర్ 25 : కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు తిరుపతి దేవస్థానంలో కుటుంబ సభ్యులతో దైవ దర్శనం చేసుకోవడం జరిగింది. మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలు, కామారెడ్డి పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలు బాగా పండాలని,దేవుని మొక్కు తీర్చుకున్నారు,

## నూతన ఫుడ్ కోర్ట్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి నవంబర్ 25 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణం బజార్ ఏరియా డబు సెట్ లైన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మిత్ర ఫుడ్ కోర్ట్ ను మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత చేతుల మీదుగా ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కస్టమర్లకు మంచి నాణ్యత తో కూడిన ఫుడ్ ఐటమ్స్ ని అందించాలని ఫుడ్ కోర్ట్ యాజమాన్యాన్ని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ ను శాలువాతో సత్కరించిన ఫుడ్ కోర్ట్ యాజమాన్యం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీలత, సరిత, లావణ్య, ఫుడ్ కోర్ట్ యాజమానులు ప్రవీణ్, మహేష్, జంపన్న, సాయికుమార్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటి నియామకం



రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ మండల కేంద్రంలో వి ఎస్ గార్డెన్ లో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం మాదిగ ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ హాజరైనారు ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు నూతన మండల కమిటీ ఏర్పాటు చేసారు రాయికల్ మండల అధ్యక్షులుగా దొబ్బల వేణు గోపాల్ అధికార ప్రతినిధిగా పాలెపు సురేష్ ఉపాధ్యక్షులుగా నక్క భీమేశ్ ప్రధాన కార్యదర్శిగా బెక్కం వెంకటేష్ ప్రచార కార్య దర్శిలుగా కండ్ల పల్లి నరేష్ మరం పేల్లి గంగారెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలేపు బాలరాజు,బాపురపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం

భద్రాచలం, నవంబర్ 25 (వాయిస్ టు డే ) : దుమ్మగూడెం మండలం, చిన్ననల్లబెల్లి గ్రామం లో సోమవారం ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకట రావు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. తెలంగాణ గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రైతులు ఈ ధాన్యం కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఏ కోరారు. అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా న్యాయం గా వ్యవహరించాలని ఆయన సూచించారు. సంబధిత వ్యవసాయ, రెవిన్యూ, జి సి సి అధికారులు సమన్వయం తో ధాన్యం కేంద్రాన్ని సక్రమం గా నిర్వహించాలని ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావు కోరారు. ఈ కార్యక్రమం లో జడ్పీటిసి తెల్లం సీతక్క, దుమ్ముగూడెం రెవెన్యూ అధికారి మామిడి అశోక్ కుమార్, జిసిసి అధికారులు, దుమ్ముగూడెం ఎస్ఐ గణేష్ పాల్గొన్నారు.



# నిధుల సమకూర్చుకుంటూ... సంక్షేమ పథకాల అమలు

**రు. 500 బోనస్ తో ఎకరాకు పదివేల లబ్ది**

**రికార్డు స్థాయిలో 22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

**రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉంది**



రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాత్రికేయ సమావేశం నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 11 నెలలు గడుస్తుందని ఇచ్చిన హామీల అమలుకు నెలనెలా నిధులు సమకూర్చుకుంటూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాళేశ్వరం, మేడిగడ్డ ఎత్తిపోతల అవసరం లేకుండానే వరద కాలువల నీటితో గత లో కంటే రికార్డు స్థాయిలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకాలకు 500 రూపాయల బోనస్ అందిందని దీంతో రైతుకు ఎకరాకు 10వేల లబ్ది చేకూరుతుందని తెలిపారు. జగిత్యాల జిల్లాలో గత సంవత్సరం 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ కాగా ఈ సీజన్లో 1 కోటి 44 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని గతం కంటే రెట్టింపు స్థాయిలో ధాన్యం సేకరణ జరగడం కాంగ్రెస్ రైతు ప్రభుత్వం అనడానికి నిదర్శనమన్నారు.సన్న రకాల ధాన్యాన్ని బయట విక్రయిస్తే ప్రభుత్వం అందించే 500 బోనస్ వర్తించదని కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ లభిస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 18 వేల కోట్లతో రైతులకు రుణమాఫీ చేపట్టిందని సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతులకు ప్రభుత్వం రుణమాఫీ అమలుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు రుణమాఫీ తో పాటు,సన్న రకాలకు 500 బోనస్ అందిస్తుందని దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో రుణమాఫీ కానీ,సన్న రకాలకు 500 బోనస్ అందించిన రాష్ట్రం ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి ప్రజలకు అండగా ఉండేందుకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,500 రూపాయలకే సబ్సిడీ సిలిండర్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొయ్యేడి మహిపాల్ రెడ్డి,ఆలయ చైర్మన్ లు దాసరి గంగాధర్, రాము,నాయకులు ఎద్దండి భూమరెడ్డి,బాపురపు నర్సయ్య,అత్తినేని గంగారెడ్డి,బత్తిని భూమయ్య,చింతలపల్లి గంగారెడ్డి,తలారి రాజేష్, కొమ్ముల ఆది రెడ్డి,షాకీర్,ఏలేటి జలంధర్, ,శ్రీకాంత్, నరసింహారెడ్డి, గుండేటి ఆనందం, అశోక్, రాజశేఖర్,రమేష్ నాయక్, నాగరాజు, శివ,రాజేష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి వార్షికోత్సవం వేడుకలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రి లో శ్రీ లోటస్ టెంపుల్ లో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారి సన్నిధిలో శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి మహిళా భజన మండలి మిరియాల లక్ష్మి బృందం భజన కార్యక్రమములో పాల్గొన్నారు.



## అటవీ విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు: డీసీఎఫ్

పాల్వంచ గ్రామీణం: అడవులు, వన్యప్రాణుల సంరక్షణలో నిర్లక్ష్యం చేస్తే సహించే ప్రసక్తేలేదని డీసీఎఫ్ బి.బాబు అన్నారు. నిరంతరం గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. స్థానిక వన్యప్రాణి సంరక్షణ విభాగం కార్యాలయంలో కిన్నెరసాని డివిజన్ అటవీ శాఖాధికారులు, సిబ్బందితో ఆయన సోమవారం సమీక్ష నిర్వహించారు. నర్సరీలు, ప్లాంటేషన్ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. అనంతరం గట్టుమళ్ల, బంగారుచెలక నర్సరీలను పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు కనకమ్మ, కిరణ్‌కుమార్, కవితామాధురి, శ్రీనివాస్, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక



హుజూరాబాద్: రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అవసరమైన కార్యాచరణతో ముందుకెళ్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ గూడూరి రాజేశ్వరి, వైస్ ఛైర్మన్‌గా నాంపెల్లి తిరుపతితోపాటు 16 మంది డైరెక్టర్లు సోమవారం ప్రమాణ స్వీకారం చేయగా.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం 3,500 ఇళ్లు మంజూరు చేసిందని, త్వరలోనే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మల్లేశం, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వొడితెల ప్రణవ్, డీఎంవో ప్రకాశ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### నిబంధనల మేరకు తూకాలు చేయాలి

శంకరపట్నం: గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలలో నిబంధనల మేరకు ధాన్యం తూకాలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని తాడికల్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. కేంద్రంలో ఓ రైతు నిల్వ చేసిన వరి ధాన్యాన్ని ప్యాడీ క్లీనర్‌తో ఎందుకు శుభ్రపరచలేదని అధికారులను ప్రశ్నించారు. ధాన్యం డబ్బులతోపాటు రూ.500 బోనస్ జమపై అక్కడున్న రైతులను మంత్రి అడిగారు. తహసీల్దార్ భాస్కర్, ఏఈవో లక్ష్మిప్రసూన, జడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బస్వయ్య, నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవాళికి పూజనీయ గ్రంథం భగవద్గీత




మక్తల్ నవంబర్ 25 వాయిస్ టుడే ప్రతినిధి: స్థానిక మక్తల్ పట్టణంలోని శిరిడి సాయి - సత్యసాయి మందిరంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించి భగవద్గీత కంఠస్థ పోటీలు ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్రరావు, మరియు మలయాళ స్వామి భగవద్గీత భక్తమండలి సభ్యులు కొలిమి రాములు మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి పూజనీయ గ్రంథము భగవద్గీత అని, విద్యార్థులు చిన్ననాటి నుండే భగవద్గీత శ్లోకాలను పఠించడం వలన వారిలో ఏకాగ్రత,జ్ఞాపకశక్తి, నైతిక విలువలు, ఆధ్యాత్మిక చింతన, క్రమశిక్షణ విద్యార్థులలో పెంపొందుతాయని అన్నారు. చిన్ననాటి బాలలు భగవద్గీత శ్లోకాలు పఠించడం పూర్వజన్మ సుకృతమని, మహాభాగ్యమని,అన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వి.భీమ్ రెడ్డి, ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, పట్టణ కార్యదర్శి మల్లికార్జున్ రావు, భజరంగదళ్ ప్రఖండ ప్రముఖ పసుపుల భీమేష్, బి.రాహుల్,మూర్తి, వి. నాగరాజ్, అక్షయ్,నరేష్ కుమార్, నవీన్,న్యాయ నిర్ణేతలుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చందూలాల్, రమేష్ రావు, కాళేశ్వర్, రవీందర్ రెడ్డి, శివారెడ్డి,రమేష్, కొలిమి రాములు, నాగప్ప, శివకుమార్,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సింగరేణి అధికారుల సంఘం తో యాజమాన్యం నిర్మాణాత్మక సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 25: సింగరేణి సంస్థ కార్పొరేట్ ఏరియాలోని ఇల్లందు క్లబ్ నందు సోమవారం సింగరేణి సంస్థ అధికారులతో సింగరేణి యాజమాన్యం సింగరేణి అధికారుల సమస్యలపై ఇతర సమస్యల పరిష్కారం కొరకు నిర్మాణాత్మక సమావేశాన్ని నిర్వహించారు. ఈ నిర్మాణాత్మక సమావేశానికి ముఖ్య అతిథులుగా సంస్థ డైరక్టర్ (ఈ & ఎం) & ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు డైరక్టర్ (పి & పి ) &పా జి. వేంకటేశ్వర రెడ్డి హాజరై అధికారులు సింగరేణి సంస్థకు నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను అధిగమించటం లో విశేష కృషి చేశారని తెలిపారు.

అనంతరం ఈ సమావేశం లో అధికారుల సంఘం నాయకులు అధికారులకు 2022-23 ఆర్థిక సంవత్సరానికి చెల్లించవలసిన పిఆర్‌పి మొత్తాన్ని వెంటనే చెల్లించాలని, అధికారులకు సంబంధించిన పదోన్నతుల సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు ఇతర సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమం లో డైరక్టర్ (ఈ&ఎం) & ఆపరేషన్స్ డి. సత్యనారాయణ రావు , డైరక్టర్ (పి & పి) & పా జి. వేంకటేశ్వర రెడ్డి తో పాటు జిఎం(పర్సనల్) ఈఈ & సి ఎస్ ఆర్ బెనెడిక్ట్ నికోలస్, జిఎం(ఎంఎస్) టి.సురేష్ బాబు, జిఎం(సి పి పి) ఏ . మనోహర్, జిఎం(ఎఫ్ &ఏ) ఎం.సుబ్బారావు, సిఎంఓ పి. సుజాత, అధికారుల సంఘం ప్రెసిడెంట్ టి.లక్ష్మీపతి గౌడ్, జనరల్ సెక్రటరీ పి.నరసింహులు, ఇతర నాయకులు పి .రాజీవ్ కుమార్, డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, రాజా గోపాల్ , ఈ.నరేష్ మరియు ఇతర జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.



## రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

మక్తల్ నవంబర్ 25 వాయిస్ టుడే ప్రతినిధి : కేంద్రంలో మూడవసారి అధికారంలోకొచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకుపాల్పడుతున్నదని.. దీనిని ప్రతిఘటించాలని ప్రజా సంఘాల నేతలు పిలుపునిచ్చారు. మక్తల్ మండలంలోని1) దాసరి దొడ్డి, 2) వనయకుంట,3) తిరుమలాపూర్, 4) చందాపూర్, 5)ఖానాపూర్, 6) జక్లేర్, 7) పంచదేవ్ పాడు 8) పారేవుల తదితర గ్రామాలలో ఏఐపీకేఎస్, టి యు సి ఐ సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకేంద్రంలో మూడవసారి అధికారంలోకొచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకుపాల్పడుతున్నదని... కార్పోరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రాన్ని, స్వావలంబనను తాకట్టు పెడుతున్నది. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కార్పొరేట్ అనుకూల కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం బరితెగించి జాతీయ సహజ వనరులు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు తెగ నమ్ముతుందని విమర్శించారు. 2016లో నరేంద్ర మోడీ పార్లమెంటులో ఇచ్చిన కనీస మద్దతు ధర హామీ నేటికీ అమలు కాలేదు అని అన్నారు.రైతుల డిమాండ్ ప్రకారం సీటు ప్లస్ 50 పంటలు పెట్టుబడుల ఖర్చుకు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించడం లేదని అన్నారు.కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి ఆహార ఉత్పత్తులకు సబ్సిడీలకు భారి గా కోతలు విధించిందన్నారు నాలుగు లేబర్ కోడ్స్ మరియు విద్యుత్ సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ?2500/- రూపాయలు, గ్యాస్ సబ్సిడీ తదితర పథకాలు అమలు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు, టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, నాయకులు గోపాల్, పంచాదేవ్ పాడు రాజు, వెంకటేష్ కానాపురం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయస్వామి ఆలయ భూమి పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మండలం సాధువెల్లి గ్రామంలో ఆంజనేయస్వామి నూతన ఆలయ శంకుస్థాపన భూమి పూజలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన పాల్గొని,శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.